APTEL/2014/14090

# శ్రీ మణికంఠ

ఎడిటర్: పచ్చార్ల ఆంజినేయులు నాయుడు

అధ్యాత్మిక, సామాజిక త్రైమాసిక పత్రిక

Volume : 1 | Issue : 2 | Dec 2014 - Feb. 2015 | Pages: 10 | Rs.5/-

సంపుటి : 1 | సంచిక : 2 | డిసెంబర్ 2014, ఫిబ్రవరి 2015 | పేజీలు :10 | వెల : 5/-

## మాలధారణం...

## నియమాల తోరణం



శ్రీకాంత్ కోడూర్, శ్రీమణికంఠ ప్రతినిధి

శబరిమలై చేరుకునే భక్తులు అయ్యప్పదీక్షలు తీసుకుంటున్నారు. స్వామి దీక్షకు గుర్తుగా మాల ధరిస్తారు. కుల మతాల కతీతంగా ఎవరైనా మాలధారన చేయవచ్చు. 40 రోజులు దీక్షతో ఉండి ఇరుముడి ధరించి శబరిమలై వెళ్లి అయ్యప్పను దర్శిస్తారు. అయితే అయ్యప్ప స్వామిని దర్శించాలంటే దీక్ష తీసుకోకుండా కూడా వెళ్లవచ్చు. ఎవరైనావెళ్లి స్వామి దర్శనం చేసుకోవచ్చు. స్త్రీలు మాత్రం 10 సంవత్సరాల లోపు, 50 సంవత్సరాలకు పైబడ్డ వారు మాత్రమే అర్హులు.

శబరిమలైలో అయ్యప్ప సన్నిధానం మొదటి అంతస్తులో ఉంది. అక్కడకు చేరడానికి తూర్పు, ఉత్తరం, పడమర దిక్కుల్లో మార్గాలున్నాయి. ఉత్తరం, పశ్చిమంవైపు ఉండే మెట్లను ఎవరైనా ఎక్కవచ్చు. తూర్పు వైపు మెట్లు ఎక్కడానికి మాత్రం ఇరుముడి ధరించినవారే అర్హులు. సాధారణంగా మండలదీక్ష (40 రోజులు)ఉండలేని వారు 20,15 మరి కొందరు వారం, ఇంకా కొందరు అప్పటికప్పుడే మాలధరించి దీక్ష తీసుకుంటటున్నారు. కానీ ఇది శాస్త్ర విరుద్ధం.

మిగతా2వ పేజీలో...

## ముక్కోటి ఫలాలు

**జనవరి 1న ముక్కోటి ఏకాదశి**

సూర్యుడు ఉత్తరాయాణానికి మారే ముందు వచ్చే పుష్యశుద్ధ ఏకాదశి. దీన్నికంటే హరివారసం, హోరిదినం, వైకుంఠత, హరి వైకుంఠం అంటారు. విష్ణుమూర్తికి ప్రీతికరమైన రోజది. ఆలయాల్లో మామూలు దినములలో ఉత్తర ద్వారాలు మూసి వుంచుతారు. ఈ పర్వదినాన వైష్ణవాలయాల్లో ఉత్తర దిక్కున వుండే వైకుంఠ ద్వారాన్ని తెరుస్తారు. ఈ ద్వారం నుండిస్వామిని దర్శించుకోవడం పుణ్యప్రదం. వైష్ణవాలయాల్లో తెల్లవారుజామున నుండే ఉత్తర ద్వారం వద్ద భక్తులు వేచి వుంటారు. 'అధరం, మధురం, వదనం, మధురేం, నయనం, మధురం, హసితం మధురం...!!

మిగతా4వ పేజీలో...

## మకర సంక్రాంతి



శ్రీకాంత్ కోడూర్, శ్రీమణికంఠ ప్రతినిధి

సంక్రాంతి శుభదినం తెలుగు సంస్కృతి పలు రూపాల్లో ప్రత్యక్షమౌ తుంది. సజీవ చైతన్యమై సరస విన్యాసాలతో మనోహరంగా తొణికిసలాడుతుంది. ఎటు చూసినా ఉత్సాహం ఉరకలు వేస్తూ కనిపి స్తుంది. తెలుగువారు మహా వైభ వముగా జరుపుకునే పండుగల్లో సంక్రాంతి ప్రథమం. తెలుగుదనానికి ప్రతీక అయి న పర్వం.

పుష్యమాసం, హేమంత ఋతువు, చల్లని గాలులు వీస్తూ మంచు కురిసే కాలంలో వస్తుంది సంక్రాంతి పండుగ. అంబరాన్ని అంటే ఆనందంతో సంబరాలు చేసుకునే పండుగ సంక్రాంతి. సంక్రాంతిలో 'సం' అంటే మిక్కిలి అని 'క్రాంతి' అంటే అభ్యుదయకరమైన మార్పు అని పెద్దలు చెబుతారు. క్రాంతితో కూడుకున్నది కాబట్టి సంక్రాంతి. అని మరికొందరి అభిప్రాయం. 'సంక్రమణం' అనే పదానికి ' చక్కగా క్రమించటం' అంటే 'నడవడం' అని అర్థం. పుష్యమాసంలో సూర్యుడు మకరరాశిలో ప్రవేశిస్తాడు. కనుకనే ఇది మకర సంక్రాంతి అయ్యింది. సంక్రాంతి పండుగ గురించి ఆలోచిస్తే ఆనందానికి, ఆరోగ్యానికి, సమాజంలో సత్సంబంధాల సద్గుణ సంప్త సాధనకు ప్రతీక. సంక్రాంతి అందరికి పండుగే. అయితే వ్యవసాయదారులకి అతి ముఖ్యమైనది. ఈ రోజులలోనే పంటలు పండి కోతలు జరిగి ధాన్యలక్ష్మి గృహాలకు చేరుతుంది. సంక్రాంతి నాలుగు రోజుల పండుగ, బోగి, మకర సంక్రాంతి, కనుమ, ముక్కనుమ అనే పేర్లతో వేడుకలు జరుపుకుంటారు. మొదటి మూడు రోజుల్లో అనేక ప్రాంతాల్లో పండుగ జరుపుకుంటే, కొన్ని ప్రాంతాల్లో నాలుగవ రోజున పండుగను ఘనంగా జరుపుకుంటారు.

మిగతా 3వ పేజీలో...

## సర్వకాలీన ఆదర్శ 'గీత'

**డిసెంబరు 2న గీతా జయంతి**



కొత్తపల్లి శివయ్య, శ్రీమణికంఠ విలేకరి

గీత ! భగవద్గీతకు క్లుప్తనామమే గీత. హిందువులకు శిరోధార్యమైన పవిత్రమైన గ్రంథం. మహాభారత యుద్ధసందర్భంలో నరుడికి (అర్జునుడికి) నారాయణుడు (శ్రీకృష్ణభగవానుడు) అందించిన ఉపదేశమిది. భగవానుడు ఉపదేశంతో తాను నిమిత్తమాత్రుడనని గుర్తించిన అర్జునుడు కర్తవ్యోన్ముఖుడయ్యాడు. నాటి నుండి ఆ నరుడి! (అర్జునడి)కే గాక నరులందరికీ ఆ ఉపదేశం ఆదర్శమైంది. కర్తవ్యాన్ని మించినది లేదు. కర్తవ్యపాలనే మనిషి విధి ! అటువంటి గీత ఆవిర్భవించిన రోజు నాడునే గీతాజయంతిగా జరుపుకుంటున్నాం. భగవద్గీత జయంతి విశిష్టత, విశేషాలు, అంశాలు మీ కోసం...

మిగతా 2వ పేజీలో...

## హరహర మహాదేవ...



ప్రత్యేక కథనం : 8వ పేజీలో...

## మన దేశంలోనే అతి పెద్ద వినాయకునిపై ఇంత చిన్న చూపేందుకు ?



వివరాలు వచ్చే సంచికలో

## జనవరి 1

## నూతన సంవత్సరం శుభాభివందనాలు

నిజానికి కొత్త సంవత్సరమనే కాలం మలుపులో ప్రతివారు ఆత్మసమీక్ష చేసుకోవడం ముఖ్యం. గతించిన సంవత్సరంలో తమ ఆకాంక్షలు నెరువేర్చకపోవడానికి కారణా లేమిటి, తమ ప్రయత్నలోపమైతే దాన్ని సరిదిద్దుకోవడమెలా అన్నది యోచించుకోవాలి. అలవాట్లకు సంబంధించి నిర్ణయాలు తీసుకున్నంత మాత్రాన సరిపోదు. ఆ నిర్ణయాలను తూ.చ. తప్పకుండా పాలించగలిగి ఉండాలి. ఆరంభ శూరత్వంలాగా విద్యార్థులు ఆ ఒక్కరోజు పుస్తకాలు ముందు వేసుకు కూర్చుని, మర్నాటి నుంచి పాత బాటే పట్టినట్లయితే ఫాయిదా ఏమీ ఉండదు. అలాగే రోజూ డైరీ రాయాలనుకుని చాలా మంది అనుకుంటారు. కొత్త మోజులో మొదలెడు తారు. తర్వాత దాని ముఖమే చూడరు. ఆశలు, ఆశయాలు ఉంటే చాలదు. వాటిని ఫలింపజే సుకునే అంకిత భావం, అంచల కృషి ఉండాలి. వ్యక్తిగత ఆశలు, ఆశయాలు, లక్ష్యసాధనలు మాత్రమే కాదు. విశ్వజన శ్రేయస్సుకు ఎవరికి వారు తమ వంతు భాధ్యతగా నూతన సంవత్స రంలో ఎలా నడుచుకోవాలో మరోసారి స్మరించుకుని, అదే ఆలోచనతో

మిగతా 3వ పేజీలో...

## యేసు లోక రక్షకుడు



**2000 సంవత్సరాల కిందట డిశంబరు 24వ తేది అర్ధరాత్రి ఏసుక్రీస్తు జన్మించారు. అందుచేత ఆ మరునాడు అనగా డిసెంబరు 25వ తేదీ క్రిస్మస్‌డే పండుగని వైభవంగా జరుపుకుంటున్నారు.**

వార్తాకథనం : 7వ పేజీలో...

## పత్రికలే... సమాజానికి దిక్సూచీలు

**శ్రీమణికంఠ త్రైమాసిక పత్రిక ఆవిర్భావ సభలో వక్తలు**



వివరాలు 3వ పేజీలో...

## పాకిస్తాన్‌లో చారిత్రక హిందూ ఆలయం

## కటాసరాజ దేవాలయం

వివరాలు వచ్చే సంచికలో

# మాలధారణం... నియమాల తోరణం

(మొదటి పేజి తరువాయి)

సన్నిధానానికి 18 మెట్లుంటాయి. ఈ 18 మెట్ల కింద ఒక్కో దేవతా యంత్రం నిక్షిప్తమై ఉందంటారు. ఈమెట్లపై కాలు మోపాలంటే ఎంతో శక్తి అవసరం. అందుకే మండల దీక్ష తర్వాత ఇరుముడి తలపై ధరించి ఆ ఇరుముడిని స్వామిగా భావించి ఆ స్వామికి నరవాహనంగా మనం 18మెట్లు ఎక్కగలగుతున్నాం. ఈ మెట్ల కింద చండిక, కపాలిక, గంధర్వ శబ్ధం, ఆదిశేషు, రేణుక, అన్నదాత, భైరవి, కార్తవీర్యుడు, హిడింబ, కర్ణపిశాచి, సప్తవారాసి, భద్ర కాళి, సుబ్రహ్మణ్యం, కృష్ణచ్ఛాయ, భేతాళ, పుళిందిని, వోయలతోపాటు శక్తివంతమైన బాణం, చురకత్తి, బరిసె, వరకత్తి, ముళ్ళకత్తి, ఈటె, పట్టాకత్తి, ముసలం, వజ్రాయుధం,గద, అంకుశం, చక్రమం, డాలు, శూలం, కడిత్తలై పాళెం, నాగలి, ఖడ్గం, మొదలగు ఆయుధాలు కూడా నిక్షిప్తం చేసి ఉన్నాయంటారు.

అలాంటి పవిత్రమైన అష్టాదశ మెట్టు ఎక్కేందుకు పవిత్రత కలగాలనే ఉద్దేశంతో దీక్షా కాలాన్ని మండలం రోజులుగా పెట్టారు. దీక్షాకాలంలో అయ్యప్పలు ధరించాల్సింది నల్లగుడ్డలు మాత్రమే. నల్ల గుడ్డలు చలికి బాగా తట్టుకుంటాయి. నలుపు శనికి ఇష్టం. శనీశ్వరుడు భయపడేది ఒక్క అయ్యప్పకు, ఆంజనేయస్వామికేనని అంటారు. ఆంజనేయస్వామి ఉపాసన చేసేవారికి శని ప్రభావం ఉండదు. నల్ల వస్త్రాలు శనికి ఆహ్వానం. శని అయ్యప్పల దగ్గరకు రాగానే మెడలో ఉండే మాల ధరించిన వస్త్రాలు అయ్యప్ప భక్తులని తెలియజేస్తుంది. అందుకే అయ్యప్పలకు శని ప్రభావం ఉండదంటారు. కొందరు గురు స్వాములు కాషాయం ధరిస్తారు. కాషాయం సన్యాసులకు మాత్రమే. అయ్యప్పలకు కాషాయం అవసరం లేదు.

దీక్షా సమయంలో మంచాలపై, పరుపులపై నిద్రించరాదు. వేడి నీటితోస్నానం, చెప్పులు ధరించడం నిషిద్ధం. కోపాన్ని పూర్తిగా వదులుకొని ఓర్మితో ఉండాలి. చన్నీళ్ల స్నానం రక్తపోటు తగ్గించి జీర్ణశక్తిని పెంచుతుంది. రోజంతా ఉత్సాహగా ఉంచుతుంది. అళుదా పంచవటి నదుల నీరు ఎంతో చల్లగా ఉన్నందున చలిని తట్టుకోవడానికి చన్నీటి స్నానం అలవాటుచేశారు. అయ్యప్పస్వామి పూజలు లక్షలు ఖర్చు పెట్టి ఆడంబరంగా చేస్తూ మూలధర్మం విస్మరిస్తుంటారు. ఉదయం స్వామి పడి పూజ 11 గంటలకు, మహానైవేద్యం 12:30 గంటలకు, అయ్యప్ప స్వాముల బిక్ష 2 లోగా పూర్తి కావాలి. రాత్రి 9 నుండి 10 లోగాపడి పూజ పూర్తి చేయాలి. భజన పేరిట పూజలు నిర్వహిస్తూ అపరాహ్నంలో పూజలు, భజనలు, అయ్యప్పల దీక్షలు పనికిరావు. పూజలలో గణేశహొమం, స్వామి అభిసేకం, పుష్పార్చన, పడిపూజలు నిర్ణీత సమయానికే పూర్తిచేయాలి.



మాల తీసే సమయంలో గుడిలో పూజారి చేతకానీ, ఇంట్లో తల్లిగానీతీయవచ్చు. ఎవరికి వారు తీసుకోరాదు. ఓర్మి, సహనం, శాంతం, ప్రేమభావన, అయ్యప్ప స్వాముల్లో తప్పనిసరిగా ఉండాలి. నియమాలను పాటించడంలో సూర్యోదయానికి పూర్వం, సూర్యాస్తమయం తరువాతలను పరిగణలోకి తీసుకోవాలి. ఎవరిని పిలిచినా పేరు పెట్టి కాకుండా స్వామి అని పిలవాలి. కుల మతాలకు తావీయకుండా అందరిని సమదృష్టితో స్వాములుగా భావించుకోవాలి. సహపంక్తి భోజనాలు చేయాలి. మితాహారం, మృదు ప్రవర్తన అవస రం. దీక్షాకాలంలో ఉన్న నియమ నిబంధనల్లో కొన్నింటినైనా నిజజీవి తంలో పాటిస్తే మాలధారణ చేసిన ఫలితం దక్కుతుంది.

# సర్వకాలీన ఆదర్శ 'గీత'

(మొదటి పేజి తరువాయి)

మార్గశిరమాసం శుక్లపక్షం ఏకాదశి తిథినాడు ప్రతి యేటా విశ్వవ్యా ప్తంగా గీతాజయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహి స్తారు. కురుక్షేత్ర యుద్ధరంగంలో శ్రీకృష్ణుడు అర్జునుడికి ఉపదేశించేదే భగవద్గీత. భారత యుద్ధం జరగడానికి భగవానుడు సర్వవిధాలా ప్రయత్నించాడు. కానీ భగవానుని ప్రయత్నాలు వ్యర్థమయ్యాయి. శ్రీకృష్ణుడు రథసారథిగా అర్జునుడు యుద్ధరంగంలో ప్రవేశించాడు. రణరంగంలో పూజ్యులైన అగ్రజులను, గురువులను, మేనమామలను, మిత్రులను, సోదరులను చూసిన అర్జునుడి మనస్సు ద్రవించింది. యుద్ధంలో వారి మరణాన్ని జీర్ణించుకోలేని అర్జునుడు ధనుర్బాణాలను వదిలివేసి శ్రీకృష్ణుడితో విజయం వద్దు, రాజ్య సుఖం అంతకన్నా వద్దు. ఎందుకీ రాజ్యకాంక్ష, ఎందకీ భోగభాగ్యాలు అని విచారించారు. శ్రీకృష్ణుడు అర్జునుడికి ధైర్యాన్ని అందిస్తూ కర్తవ్యాన్ని నిర్వహణనే శ్రీమద్భగవద్గీతగా ఉద్భోధించాడు. పద్దెనిమిదిరోజులు ఏకధాటిగా సాగిన కురుక్షేత్రంలో శ్రీకృష్ణుడి ఆశీస్సులతో పాండవులు విజయాన్ని పొందారు. ఈ పుణ్యతిథి నాడు శ్రీకృష్ణుడు ఉపదేశించిన గీతాసారాంశం సర్వజనులకు ఆదర్శప్రాయంగా నిలిచింది. అందుకే గీతాజ యంతి. ఉత్తర భారతదేశంలోని హర్యానా రాష్ట్రంలో ఉన్న కురు క్షేత్రంలో భారత యుద్ధం కౌరవపాండవుల మధ్య జరిగింది. అందుకే కురుక్షేత్రానికి ఈ గీతాజయంత్రి రోజున దేశం నలుమూలల నుండి అసంఖ్యాకంగా భక్తులు విచ్చేస్తారు. ఇక్కడ ఉన్న సన్నిహిత సరోవరం, బ్రహ్మసరోవరాల్లో పుణ్యస్నానాలను ఆచరిస్తారు. ఆ రోజంతా గీతాపా రాయణం చేయిస్తారు.

భారత యుద్ధం జరుగుతుండగా దృతరాష్ట్రునికి సంజ యుడు యుద్ధ విశేషాలను వివరించారు. సంజయుని దృతరాష్ట్రుని అంతరంగికుడు వేదవ్యాసుని అనుగ్రహంతో దివ్యదృష్టితో సంజయుడు జరుగుతున్న యుద్ధ కాండను దృతరాష్ట్రునికి వివరించాడు. కురుక్షేత్రం పవిత్ర ప్రదేశంగా ప్రసిద్ధి చెందింది. ఆ ప్రదేశంలోనే మనువు మను స్మృతిని రచించారు. రుగ్వేద, సామవేదాలు అక్షరరూపం దాల్చింది. ఈ పుణ్యస్థలంలోనే శ్రీకృష్ణుడు, గౌతమ బుద్ధుడు, సిక్కు గురు వుల వంటి మహామహులు అడుగుపెట్టి పావనం చేసిన పుణ్య ప్రదేశం కురుక్షేత్రం. భగవద్గీతలో ప్రతి మానవునికి అన్వయం అయ్యే వాక్యాల కర్మణ్యే మధికారస్తే మాఫలేఝ కవాచన - కర్మ చేయుట యందు నీకు అధికారం ఉన్నదేకానీ, దాని కర్మఫలం పై లేదు అని శ్రీకృష్ణుడు కర్మ సిద్ధాంతాన్ని వివరిం చాడు. భగవద్గీత వేదాంత,భౌతిక ధర్మాచారాలను తెలుపు తుంది.నవీనయుగంలో ఉన్నత విలువలతో మానవుడు జీవనం సాగించేందుకు అనువైన సాధనం భగవద్గీత.సరైన నిర్ణయాలను తీసుకొనేందుకు, గుర్తింపును కోల్పోకుండా ఉన్నత విలువలుగల మానవుడిగా సమాజంలోసగటు మనిషి జీవించేందుకు దర్పణం భగవద్గీత. దీనిలో ప్రతి రోజు ఎదురయ్యే సమస్యలను పరిష్కార మార్గాలను పేర్కొనడం జరిగింది. 18 అధ్యా యాయములుగల ఈ పవిత్ర గ్రంథం హిందూవులకు ఆదర్శ గ్రంథం. గీతాజయంతి రోజున ప్రతి కృష్ణాలయాల్లో స్తోత్ర పాఠాలు, గీతపఠనం, భజనలు, హారతులు, నృత్య గానాలు, వారంరోజులు ఈ గీతాజయంతి ఉత్సవ వేడుకలు కురు క్షేత్రంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. దీన్ని గీతాజయంతి సమారాహొాఅని పిలుస్తారు. విశ్వవాస్తంగా విస్తరించిన ఇస్కాన్ (ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణా కాన్షన్‌నెస్)ఆలయాల్లో గీతా జయంతి సంబరాలు వైభవంగా జరుగుతాయి. గీతాజయంతి పర్వదినాన్ని మోక్షద ఏకాదశిఅనిపిలుస్తారు. ఈ ఏకాదశి పుణ్యతిథి ఉపవాసం ఉండి మరునాడు ద్వాదశి రోజున పుణ్య స్నానాన్ని ఆచరించి కృష్ణపూజ అనంతరం ఉపవాస విరమణ చేయటం ఆచారం. భగవద్గీత ఆవిర్భవించిన పుణ్యతిథి హిందు వులు శ్రీ భగవానుడు ఉపదేశించిన భగవద్గీత పారాయ ణంద్వారా పూజ తరించడం సంప్రదాయంగా వస్తోంది. కర్తవ్య పాలనే మన విధి అని బోధించే భక్తి సర్వకాలాలకు సర్వులకు ఆదర్శనీయమే...!

# మహిమాన్వితుడు ఓ.డి.చెరువు మణికంఠుడు

శ్రీకాంత్ కోడూర్, శ్రీమణికంఠ ప్రతినిధి

పిలిస్తే పలికే దైవంగా భక్తుల కొంగు బంగారంగా పూజలందుకునే అనంతపురం జిల్లా ఓ.డి.చెరువు మండలంలో వెలసిన శ్రీశ్రీశ్రీ ధర్మశాస్తా (అయ్యప్పస్వామి) మణికంఠుడు మహిమాన్వితుడుగా పేరుగాంచుతున్నాడు. మండల పరిధిలోని యం.కొత్తపల్లి స్వర్ణబండపై ప్రకృతి ఒడిలో వెలసిన శ్రీశ్రీశ్రీ మణికంఠుడు భక్తుల ఆరాధ్యదైవంగా పూజలందుకుంటున్నారు. ప్రతి రోజూ ఎంతో మంది భక్తులు అందులో భాగంగా బుధవారం (అయ్యప్పస్వామి జన్మదినం) వచ్చి మణికంఠస్వామిని దర్శించుకొని తమ మొక్కులను తీర్చుకుంటున్నారు. స్వామివారిని దర్శిస్తే ఈతిబాధలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. సంతానం లేనివారు స్వామిని దర్శించుకొని ఆలయం చుట్టూ మూడు ప్రదక్షిణలు చేసి సమర్పించిన పుష్పాలు కుడివైపు రాలితే సంతానం కలుగుతుందని నమ్మకం. ఆలయానికి సేవలందిస్తే శుభాలు కలుగుతాయని స్వచ్ఛందంగా భక్తులు స్వామివారి దీపధూపాలకు తమ సహాయసహకారాలు అందిస్తుంటారు. అంతేకాకుండా ఆలయ నిర్మాణంలో సేవలందించిన రమణ కుమారుడికి, కుంట్లపల్లి నరసిం ములు కుమారుడు ఇండియన్ ఆర్మిలో ఉద్యోగాలు పొందినట్లు వారు విశ్వాసం వ్యక్తపరుస్తున్నారు. విద్యార్థులు నిరంతరం శ్రీమణికంఠ అయ్యప్పస్వామి ఆయలం దూరమైనా దర్శనం చేసుకుంటే మంచి విజ్ఞానం కలిగిస్తారని నమ్మకం. ఇటీవల సామాజిక తనిఖీ(సోషియల్ ఆడిట్) డి.ఆర్.పీ. భారతి కళ్యాదుర్గం నుండి మండలానికి రావడం జరిగింది. దేవాలయ సమీపంలో బాలుర వసతిగృహం వుండడంతో అధికారులు బస ఏర్పాటు చేయగా రూ.8 వేలు సెల్‌ఫోన్, నగదు దొంగలించగా బండపైన అయ్యప్పస్వామిని దర్శించి అక్కడున్న వారిని దేవాలయం వద్ద ప్రమాణానికి రమ్మని కోరడంతో రాత్రికి రాత్రి సెల్‌ఫోన్, నగదు ఒక చెట్టుకింద వుందని సిబ్బంది ద్వారా ఫోన్



సమాచారం అందడంతో అధికారి భారతి అయ్యప్పస్వామికి ప్రత్యేక పూలహారాలతో పూజలు నిర్వహించే ఏర్పాట్లు చేయడంపై అందరూ హర్షించారు. వందలాదిమంది దర్శనార్థం వస్తున్నా ఆలయంలో వసతులు కరువయ్యాయి. ఆలయానికి సరైన రహదారి సౌకర్యం లేక భక్తులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దాతలు, భక్తాదులు ముందుకు వచ్చి ఆలయ ప్రాంతంలో భక్తులకు వసతులు కల్పించాలని, అదే విధంగా రహదారి సౌకర్యం కల్పించాలని భక్తులు కోరుతున్నారు.

# అయ్యప్పస్వామికి అక్షరాభిషేకం...మాటలో పాట

1993 సం।7లో 'శాస్త్రా సన్నిధిలో అభిషేకం' పాటను కర్నూలు భాస్కర్‌నగర్ శ్రీధర్మశాస్త్రా అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతి రోజు తెల్లవారుజామున గర్భలాయం ముందు నిలబడి 5 గంటలకు 15 నిమిషాలకు అభిషస్త్రకాలు నిర్వహించే క్రమములో పాట మొదలుపెట్టి 6 గం॥లకు మహామంగళహారతి వరకు (45 నిమిషాలు) పాడే అవకాశం కల్పించిన పూజారి బాలస్వామి కర్నూలు ఆలయ కమిటి వారు పాట కోసం ప్రత్యేక సమయం కేటాయించి నాతోపాడించుకోవడం అయ్యప్పస్వామి కృపతోవారికి నమస్కారాలు తెలుపుకుంటున్నాను. దేవాలయం తలుపులు తెరిచిన తక్షణం పాటను దాదాపుగా 8 సం॥లు పాడడంతో శ్రీమణికంఠ ఆలయ నిర్మాణం, పత్రిక నిర్వహణకు సామర్థ్యం కల్పించినట్లు భావిస్తూ "శాస్త్రాసన్నిధి అభిషేకం' నా మాటలో పాట...

పదపల్లవి : శాస్త్రా సన్నిధి అభిషేకం - ధర్మశాస్త్రా సన్నిధి అభిషేకం (2)శాస్త్రా.

1. అక్షరాలు కాని నేను స్వామివారికి - స్వామి అక్షరాభిషేకమయ్యా స్వామివారికి 'శాస్త్రా' (2)
2. మంచి గంగను తెచ్చినాము స్వామివారికి - స్వామి జలాభిషేకమయ్యస్వామవారికి 'శాస్త్రా' (2)
3. పసుపు కుంకుమ తెచ్చినాము స్వామివారికి ... పసుపు కుంకమాభిషేకమయ్య స్వామివారికి 'శాస్త్రా' (2)
4. సుగంథం తెచ్చినాముస్వామి వారికి.... స్మామి చందనాభిషేకుమయ్య స్వామివారికి 'శాస్త్రా'
5. విభూది తెచ్చినాము స్వామివారికి ... స్వామి భస్మాభిషేకమయ్య స్వామివారికి 'శాస్త్రా'
6. ఆవుపాలు తెచ్చినాముస్వామి వారికి... స్వామి పాలాభిసేకమయ్య స్వామి వారికి 'శాస్త్రా'
7. ఆవు పెరుగు తెచ్చినాము స్వామి వారికి ... స్వామి పెరుగాభిషేకమయ్య స్వామి వారికి "శాస్త్రా'
8. ఆవు నెయ్యి తెచ్చినాము స్వామి వారికి... స్వామి నెయ్యాభిషేకమయ్యా స్వామి వారికి 'శాస్త్రా'
9. పుట్ట తేనె తెచ్చినాము స్వామివారికి ... స్వామి తేనాభిషేకమయ్య స్వామివారికి 'శాస్త్రా'
10. పంచ ఫలాలు తెచ్చినాము స్వామివారికి ... స్వామి పంచామృతాభిషేకమయ్య స్వామివారికి 'శాస్త్రా'
11. దంపుడు బియ్యం తెచ్చినాము స్వామివారికి ... స్వామి ధాన్యాభిషేకమయ్య స్వామివారికి 'శాస్త్రా'
12. పంచధార తెచ్చినాము స్వామి వారికి ... స్వామి మధురాభిషేకమయ్య స్వామివారికి 'శాస్త్రా'
13. నారీ కేశాలు తెచ్చినాము స్వామి వారికి ... స్వామి నారీకేశాజలాభిషేకమయ్యా స్వామి వారికి 'శాస్త్రా'
14. పన్నీరు తెచ్చినాము స్వామివారికి ... స్వామి పన్నీరాభిషేకమయ్య స్వామివారికి 'శాస్త్రా'
15. బంగారుతెచ్చినాముస్వామి వారికి ... స్వామి స్వర్ణాభిషేకమయ్య స్వామివారికి 'శాస్త్రా'
16. పుష్పాలు తెచ్చినాము స్వామివారికి....స్వామి పుష్పాభిషేకమయ్య స్వామివారికి 'శాస్త్రా'
17. పట్టువస్త్రం తెచ్చినాము స్వామివారికి... స్వామి పట్టాభిషేకమయ్య స్వామివారికి 'శాస్త్రా'
18. కర్పూరము తెచ్చినాము స్వామివారికి... స్వామి కర్పూరహారతయ్య స్వామివారికి 'శాస్త్రా'

# మకర సంక్రాంతి





(మొదటి పేజి తరువాయి)

ఇక స్త్రీలు ప్రతి దినం వేకువ సమయాన్నే లేచి, ఇళ్ళ ముంగిట కళ్ళాపి చల్లి, గొబ్బెమ్మలను పెట్టి, రకరకాల రంగవల్లుల్ని అందంగా తీరుస్తారు. తమలోని కళానైపుణ్యాన్ని గృహాలంకరణ ద్వారా ప్రదర్శిస్తారు. ఒక రోజు వేసిన ముగ్గును మరో రోజు వేయకుండా జాగ్రత్త పడతారు. ఈ శుభవేళ్ళలో ప్రతి గృహిణి మంచి చిత్రకారిణి, ప్రతి గృహం ఒక చిత్రశాల. పండుగ ముగ్గుల్లో ముఖ్యంగా రథం ముగ్గు సూర్య గమనానికి సంకేతం. వీధుల్లో పూర్వం ముగ్గుల్ని బియ్యం పిండితో వేసేవారు. (అది పిపిలికాది) సూక్ష్మజీవులకు ఆహారం కావాలనే భూతదయా దృష్టి కాబోలు.

పండుగ మొదటి రోజు భోగి. ఈ రోజు తెల్లవారు జామునే నిద్రలేచి భోగి మంట వేస్తారు. దీనితో భోగి పేద విరగడవుతోందని, ఆ మంట చూసేవారికి మేలు జరుగుతుందని పెద్దల విశ్వాసం. కుటుంబ సభ్యులంతా తలస్నానం చేసి కొత్తబట్టలు కట్టుకుని కళకళలాడుతూ కనిపిస్తారు. స్త్రీలు మట్టితో చేసిన అమ్మవారిని గౌరమ్మతల్లిగా భావిస్తూ పూజిస్తారు. సాయంకాలం చిన్నారులను భోగి సింగారించి వారి తల (నెత్తి) మీద రేగుపండ్లు, పప్పులు, బొరుగులు, చెరకు ముక్కలు, చిల్లర డబ్బులు ఇటవగైరా తలచుట్టూ తిప్పి కలిపిపోస్తారు. మహిళలను పేరంటానికి పిలిచి పంచదారతో చేసిన చిన్న చిన్న బొమ్మల్ని కుంకుమ భరిణల్ని తాంబూలంతో పాటు కానుకగా ఇస్తారు. ఈ రోజులు బొమ్మలను అలంకరించి కొలువు పెట్టి మహావేడక చేస్తారు. భోగినాడు పాలు పొంగించే విధానం భలే పసందుగా వుంటుంది. నట్టిల్లు చక్కగా అలికి, చతురస్రా ఆకారంలో (నాలుగు వైపులా) ముగ్గులు వేసి నాలుగ దిశల్లో పేర్చుతాడు. నవధాన్యాలు చుట్టూ పోస్తారు. ఆ పిడకల మీద పాలగిన్నె పెట్టి నిప్పు పిడకల్ని ముట్టిస్తారు. పాలు తూర్పుద ఇశలో పొంగితే శుభంగా భావిస్తారు. అందుకే కుటుంబీకలంతా పాలు ఎటువైపు పొంగుతాయో అని ఆసక్తిగా ఎదుచూస్తూ కూర్చుంటారు. బాలికలు గుమ్మడి పూలతో పసుపు, కుంకులమలతో గొబ్బిపూజ చేస్తారు. ముగ్గుల్లో గోమయంతో చేసిన మూడు గొబ్బిళ్లను, శ్రీకృష్ణుడు, గోమాత, గోవర్ధనగిరి పాటలు పాడతారు. గొబ్బి దేవతను మహాలక్ష్మి స్వరూపిణిగా కూడా స్తుతిస్తారు. ఇలాంటి పాటలు పల్లెల్లో ఎక్కువ పాడుతూ ఆడుతూ సంబరాలు చేసుకుంటారు.

భోగి పండుగకు మర్నాడు సంక్రాంతి. సంక్రాంతి అంటే సూర్యుడు ధనురాశి నుంచి మకర రాశిలో ప్రవేశించి తన గమనాన్ని తగ్గించి, ప్రతాపాన్ని చూపించటానికి సిద్ధమయ్యే ఉత్తరాయణ పుణ్యకాలం మకర సంక్రాంతి పర్వదినం. సూర్యుడు మకరరాశిలో ప్రవేశించిన నాటి నుంచి సూర్యకిరణాలలో ఉష్టత హెచ్చుతుంది. విశ్వంలోని సమస్త ప్రాణకోటికి జీవప్రదాత సూర్యుడు. అందువల్లే మక సంక్రాంతి పర్వదినాన సూర్యారాధనకు ప్రత్యేక ప్రాధాన్యం. మకర సంక్రాంతి రోజున విరివిగా దానాలు చేస్తారు. వ్యవసాయ వృత్తికి చేదోడుగా నిలిచిన పశువులకు కృతజ్ఞత చూపే విధంగా రైతులు కనుమ పండుగనాడు పశువులను పూజిస్తారు. పశువులను శుభ్రంగా కడిగి కొమ్ములకు రంగులద్ది, సుందరంగా అలంకరించి పశువుల కొట్టంలో (పశువులపాక) పొంగలి చేసి నైవేద్యం పెట్టి, ఉత్సాహంగా పాటలు పాడుతూ పసుపు కుంకుమలు పొంగలిలో కలిపి పొలాల్లో చల్లిస్తారు. వివిధ వృత్తుల వారు తమ వృత్తి లక్షణాలని చూపుతూ ఇంటింటికి తిరుగుతారు. గంగిరెద్లవాడు, బుడబుక్కలవారు, హరిదాసులు, జంగములు, దొమ్మరులు, బాలపంతులు మొదలైనవారు వీధుల వెంట తిరుగుతూ బిక్ష స్వీకరిస్తారు. ఈ జానపదులు అనేక గేయాలు పాడుతూ జానపద విజ్ఞానాన్ని తెలియజేస్తుంటారు. కొత్తగా పెళ్లి అయిన వధువులు ముక్కనుమ నాడు అనగా కనుమ పండుగమరునాడు సావిత్రి గౌరివ్రతం, బొమ్మల నోముల పేర ప్రారంభించి తొమ్మిది రోజులు చేస్తారు. దీనివల్ల భర్త పట్ల అనురాగం పెరుగుతుందని చెబుతారు.

భోగి పండుగ నాడు పెట్టి గౌరమ్మను కనుమరోజు సాయంత్రం (సంధ్యఅస్తమయం) మహిళలు,చిన్నారులు, బాలికలు కలిసి తీసుకెళ్లి ఊరు చివర నీటిలో జలక్రీడలాడిస్తారు. నీటిలో వత్తులు వెలిగించిన దీపాలను వదులుతూ పాటలను పాడుతారు. ఏటికి వెళ్లేటప్పుడు పులిహోరా, పెరుగన్నం వంటి వంకాలు తీసుకొని అందరూ ముచ్చట్లు ముచ్చటిస్తూ గౌరవమ్మ దేవతను నీటిలో కలిపిన తరువాత వంటకాలు ఆరగిస్తారు. చిరువ్యాపారులు గ్రామాల్లో బొమ్మలను, రంగుల రాట్నం ఆడించేవాళ్ళు, పిల్లల దృష్టిని (ఆకర్షించి) పిల్లల ఆటలతో, పెద్దల పాటలతో గ్రామాల్లో ఎంతో సందడిగా చూడముచ్చటగా ఉంటుంది. ఇలా తెలుగు వెలుగుల సంక్రాంతి ‘ సంబరాలకు ఆనందోత్సాహాలతో స్వాగతం పలుకుదాం.’

(జనవరి 14,15,16 భోగి, సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలతో..)

## పత్రికలే ... సమాజానికి దిక్సూచీలు

(మొదటి పేజి తరువాయి)

పత్రికలే సమాజానికి దిక్సూచీలుగా పనిచేస్తాయని వక్తలుపేర్కొన్నారు. సెప్టెంబరు మాసం మొదటివారంలో ‘శ్రీమణికంఠ త్రైమాసపత్రిక’ అనంతపురం జిల్లా ఓ.డి.చెరువు మండల కేంద్రలో మండల అభివృద్ధి కార్యాలయంలో హరితశ్రీ జయమని పబ్లికేషన్స్ శ్రీమణికంఠ ఆధ్యాత్మాక సామాజిక త్రైమాస పత్రికను పలువురు అధికారులు, నాయకులు ఆవిష్కరించారు. ఆవిష్కరణ సభకు మండల తహసీల్దారు లక్ష్మినాయక్, యం.పి.డి.ఓ. శ్రీరాములు, నల్లమాడ సి.ఐ.రవీంద్ర నాథరెడ్డి, జెడ్పీటీసీ పిట్టా ఓబుళరెడ్డి, నాగరత్నబాయి, శ్రీదేవి, రమణమ్మ, భాస్కర్‌రెడ్డి, నాగిరెడ్డి, రంగారెడ్డి, సూర్యనారాయణరెడ్డి, మారన్న, బోయపాటి కవిత, రమాదేవి, బిందుమాధవి, యం.పి.టి.సి.లు శంకర్ నాయుడు, గంగన్న, సోమశేఖర్, ఉషారాణి, తులసిబాయి, జయమ్మ, బి. అరుణ, లక్ష్మిపతిరెడ్డి, అరుణమ్మ,శ్రీనివాసరెడ్డి, బోయపాటి జగన్,



మాజీ సర్పంచ్‌లు ఎద్దుల వెంకటరంగారెడ్డి, షఫీ, కుర్లి నర్సిరెడ్డి, డీలర్ల సంఘం ప్రతినిధులు ఈశ్వరప్ప, నల్లబొర్లపల్లి లక్ష్మీపతిరెడ్డి, రాజారెడ్డి, వైద్యాధికారి వెంకటరమణానాయక్, పశువైద్యాధికారి శ్రీరాములు నాయక్, సహాయకులు భాస్కర్, ఏ.పి.ఓ. మంజుల, ఇ.ఎల్.సుబ్బారెడ్డి, వీఆర్వోలు వాసుదేవరెడ్డి, నాగప్ప, నల్లప్ప, మహేంద్రస్వామి, ఆదినారాయణమ్మ, యం.ఇ.ఓ. కృష్ణానాయక్, ఇ.ఓ.ఆర్.డి. ప్రభాకర్, హాజరయ్యారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ... ప్రజాసమస్యలు, సమాజశ్రేయస్సును దృష్టిలోపెట్టుకొని పత్రికల్లో కథనాలు రావాలనికోరారు. శ్రీమణికంఠ సంపాదకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు దశాబ్ధకాలంగా పాత్రికేయునిగా ప్రజల పక్షానవుంటూ.. మండల ప్రజానికం మన్ననలు పొందుతూ స్వీయసంపాదకీయంలో శ్రీమణికంఠ ఆధ్యాత్మిక, సామాజిక పత్రికను స్థాపించడం శ్రమతో కూడిన విషయమన్నారు. శ్రీమణికంఠ పత్రిక అంచలంచలుగా అందరి మన్ననలు



తిరుపతిలోని అలిపిరి వద్ద శ్రీమణికంట పత్రిక ఆవిష్కరించని కళాకారుల సంఘం నాయకులు

పొందుతూ ముందుకెళ్లాలని ఆశిస్తూన్నట్లు తెలిపారు. అయ్యప్పస్వామి దేవాలయం నిర్మాణ సంకల్పకులు పలుసేవా కార్యక్రమాలు చేపట్టడం హర్షించేర విషయంగా కొనియాడారు. ఆలయ అభివృద్ధిలో అన్ని వర్గాల ప్రజల సహాయసహకారాలు అందించేందుకు సహకారాలు అందిస్తామని పత్రికా సంపాదకులు పచ్చార్ల ఆంజనేయులునాయుడు భరోసా ఇచ్చారు.

**నిరంతర శ్రమజీవి పచ్చార్ల - రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి**

సేవాభావం అలవర్చుకొని ఏ వృత్తిని ఎన్నుకున్నా నిరంతరం శ్రమించి నిస్వార్ధంగా సేవలందించే వ్యక్తి పచ్చార్ల ఆంజనేయులు నాయుడు అని జానపదవృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూల మామిడి యాదగిరి శ్రీమణికంఠ పత్రిక ఆవిష్కరణ సభలో పేర్కొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి అయ్యప్ప ఆలయం

బొలారంలో ఉన్న అయ్యప్ప ఆలయం ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిదని చెబుతారు. తెలుగునాట తొలి అయ్యప్ప సేవాసమతి 1952లో సికిందరాబాదు బొలారంలో ఏర్పడిందని అంటారు. మొదట్లో రాజలింగం మొలియార్‌గారి కాంపౌండ్‌లో పూజలు సాగించిన సేవాసమితి, ఆ తరువాత ఆ కుటుంబం ఇచ్చిన స్థలంలోనే గుడి నిర్మాణం జరిగింది. ప్రస్తుతం అయ్యప్ప, వినాయకుడు,నాగరాజు, దేవి ఆలయాలు అక్కడ ఉన్నాయి. బ్రహ్మ, రాక్షసుడు గుడి ఒకటి కూడా ఉండడం ఇక్కడి విశేషం.

శబరిమలైలో అగ్నిప్రమాదం తరువాత అక్కడ కొత్త విగ్రహానికి ప్రతిష్టాపన చేసిన తెలుగు సంతతివారైన తాళవన్ కంఠరారు శంకరారు తంత్రే బొలారం ఆలయంలోని విగ్రహానికి ప్రతిష్టాపన చేశారు. అక్కడి మూలవిరాట్టును తయారుచేసిన వట్టినాథ ఆచారి (నాగర్‌కోయిల్, తమిళనాడు) గారే ఇక్కడి విగ్రహాన్ని కూడా తయారుచేసి ఉండడం ఒక ప్రత్యేకత ! బొలారం అయ్యప్పగుడిలో అర్చకులు కేరళ నుంచి వచ్చిన నంబూద్రి బ్రాహ్మణులే... అయ్యప్ప అర్చన తాంత్రికం, శంఖువు, చక్రం మొదలైన ముద్రలతో కూడి ఉంటుంది. బొలారం అయ్యప్ప ఆలయం భగవద్భక్తులకు మంచి కూడలి.

## జనవరి 1
## నూతన సంవత్సరం శుభాభివందనాలు

(మొదటి పేజి తరువాయి)

పూనుకోవాలి. ప్రప్రథ మంగా శాంతికి విఘాతం కలగని రీతిలో మెలగాలి. సమాజసేవలపై దృష్టి పెట్టాలి. పర్యావరణ పరిరక్షణ (ప్రస్తుతం స్వచ్ఛఆంధ్ర) కు కంకణ బద్ధులు కావాలి. కొన్ని పనులకు (సేవలకు) ఖర్చులు ఏమీ ఉండవు. చేయలేక పోవడమంటూ ఏదీ ఉండనే ఉండదు. కేవలం సంకల్పం ఉంటేచాలు.నీటి పొదుపు పాటింపు, తదితర అంశాలన్నిఉదాహరణగాచెప్పుకోవచ్చు. కన్ను మూసితెరిచేలోగా కాలం కరిగిపోతుంది. అదే వాస్తవాన్ని గుర్తుం చుకొని కాలాన్ని మేలైన రీతిలో ఉపయోగించుకోవాలి. విలువైన కాలన్ని అందుకు తగట్టు వినియోగించుకోగలిగితే విజయాలు సిద్ధించడం తథ్యం.

కేవలం సంకల్పం ఉంటే చాలు, నీటి పొదుపు, విద్యుత్తు పొదుపు, కాలుష్యాన్ని పెంచే వస్తువుల వాడకం నిలిపివేత, ఇల్లు, వీధి, గ్రామము ప్రతిచోట శుభ్రత పాటింపు తదితర అంశాలన్ని అందుకు ఉదాహరణలుగా చెప్పకోవచ్చు. కన్నుమూసి తెరిసేలోపే కాలం కరిగిపోవనుంది అనే వాస్తవాన్ని గుర్తించుకొని కాలాన్ని మేలైన రీతిలో ఉపయోగించుకోవాలి విలువైన కాలాన్ని అందుకు తగ్గట్టుగా వినియోగించుకోగలిగితే విజయాలు సిద్ధించటం తథ్యం. నూతన సంవత్సరంలో సరికొత్త కృషితో కలలు నిజం చేసుకొనడానికి ప్రయ త్నించాలి. నాణ్య మైన ఆలోచనలతో ముందుకు సాగే వారికి నూతన సంవత్సరం నవనందనవూదోటగా ఆవిష్కరిస్తుంది. దృఢసంకల్పం, మీ పెట్టుబడి అయితే.. ఉత్తమ ఫలితాలు మీవే !

శ్రీ మణికంఠ
త్రైమాసిక పత్రిక
SRI MANIKANTA QUARTARLY
December 2014- February-2015
డిసెంబరు 2014 - ఫిబ్రవరి-2015


# కలియుగ దైవం సత్యసాయి




కొత్తపల్లి శివయ్య, శ్రీమణికంఠ విలేకరి

ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో భగవాన్ సత్య సాయిబాబా వారి 89వ జన్మదిన వేడుకలు నవంబర్ 23 ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్ణాటక గవర్నర్ వాజ్‌భవిలా, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి చిన్నరాజప్ప, ఐ.టి. శాఖా మంత్రి పల్లె రఘునాథరెడ్డి, పౌరసరఫరాల శాఖా మంత్రి పరిటాల సునీత, పలువురు ఎమ్మెల్యేలు ఎంపిలు జిల్లా కలెక్టర్, జాయి ంట్ కలెక్టర్ తదితర ప్రముఖులు, విద్యార్థులు హాజరయ్యారు. సత్యసాయి బాబా జయంతి వేడుకల సందర్భంగా పుట్టపర్తి జనసంద్ర మైంది. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రశాంతి నిలయం దేదీప్యమానంగా వెలు గుతూ ఆ వెలుగులో స్వర్గాన్ని సైతం మరిపించే విధంగా భక్తులకు కనువిందు చేసింది. అనం తరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించారు.

## ఖాద్రిపురంలో...అయ్యప్పస్వామి నామము., ఆలయ రూపము,. శరణ ఘోష పలికించిన

### 'శ్రీశ్రీశ్రీజనార్థన గురుస్వామి'



4 దశాబ్దాలకు మునుపు ఖాద్రీపురంలో అయ్యప్పమాల అనే విషయమే తెలియదనేది జగమెరిగిన సత్యం. అయ్యప్పస్వామి నామము, ఆలయ రూపము, శరణఘోష వినిపించేందుకు సాక్షాత్తు శబరిమల అయ్యప్పస్వామి ఖాద్రీపురంకు జనార్థన గురుస్వామి రూపంలో రావడం అప్పట్లో ఐదారుగురితో మొదలైన అయ్యప్పమాలధారణ నేడు వేలాదిగా అయ్యప్పదీక్ష బూనడంలో జనార్థన సంకల్పమే అందుకు నిదర్శనం. ఆలయన నిర్మాణం జనార్థన గురుస్వామి ఆలోచనలో ప్రస్తుతమున్న ప్రాంతంలో రూపుదిద్దుకుంది. ఖాద్రీ అయ్యప్ప సన్నిధి అంటే జనార్థన గురుస్వామి అనే విషయం కదిరి డివిజన్‌లో వున్న అయ్యప్ప భక్తాదులకు గుర్తుండే అంశమే. ఎలా వచ్చాడో... ఎక్కడికి వెళ్లాడో భగవాన్ స్వరూపుడు 'జనార్థన గురువు' ఆశీస్సులు అయ్యప్ప భక్తాదులకుర వుండాలని ప్రార్థిస్తూ... ఓం స్వామియే శరణమయ్యప్ప.

## ఆంజనేయస్వామి దేవాలయం నిర్మాణానికి ఎం.పి.నిధులు



కొత్తపల్లి శివయ్య, శ్రీమణికంఠ విలేకరి

ఆంధ్ర, కర్ణాటక, భక్తులకు కొంగు బంగారమైన గంగిరెడ్డిపల్లి ఆంజనేయస్వామి దేవాలయాన్ని హిందూపురం ఎంపీ నిమ్మలకిష్టప్ప (ఎంపీ నిధులతో) నిర్మాణం చేయిస్తున్నట్లు దేవాలయ కమిటీ పేర్కొంది. వివరాల్లోకి వెళితే పుట్టపర్తి మండలం పరిధిలోని గంగిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో చెరువు గట్టుపై వెలసిన మహిమాన్వితుడు శ్రీ ఆంజనేయ స్వామికి గతంలో చిన్న ఆలయం నిర్మించారు. భక్తుల తాకిడి అధికం కావడంతో భక్తులందరు ఇబ్బందులు పడేవారు. కార్తీక మాసం, శ్రావన మాసాల్లో ఆంధ్రనుంచే కాక కర్ణాటకు



రాష్ట్రాల నుంచి భక్తులు అధికంగా వచ్చేవారు. ఆలయం వెనుక వైపున కొండ ప్రాంతం, ముందువైపున చెరువు ఉండడంతో ఆహ్లాదకర వాతావరణం నెలకొనడంతో భక్తులు ఉదయం నుంచి సాయంత్రం వరకూ అక్కడే ఉండి వెళ్లేవారు. నిధుల లేమితో ఆలయం అభివృద్ధి కాకపోవడంతో భక్తులు ఇబ్బందిపడేవారు. ఆలయా నికి వచ్చే భక్తులు తమ ఇబ్బందుల గురించి ఎంపీకి విన్నవించడంతో ఆలయ అభివృద్ధికి ముందు కొచ్చి నట్లు ఆలయ కమిటి సభ్యులు పేర్కొన్నారు. నిలువెత్తు రాతి విగ్రహాన్ని యథాలాపంగా ఉంచి చుట్టూ ఉన్న గుడి నిర్మాణాలను తొలగించి అక్కడే పెద్ద మంట పాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. చెరువు నిండితే చూడడానికి ఎంతో బాగుటుందని పర్యాటకంగా అభివృద్ధి చేసే వేలాది మంది భక్తులు ఇక్కడికి విచ్చేస్తారని గ్రామ స్తులు పేర్కొన్నారు. ఈ విషయమై పంచాయితీరాజ్ డీఈ రామసుబ్బారెడ్డిని వివరణ కోరగా ఎంపీ నిధులు సుమారు రూ. 20 లక్షల వ్యయంతో నిర్మాణాలు చేపట్టినట్లు చెప్పారు. నిర్మాణ బాధ్యతలు అన్నీ ఆలయ కమిటికే అప్పగించినట్లు చెప్పారు.

**బోరు మంజూరు :**

హిందూపురం పార్లమెంటు సభ్యులు నిమ్మలక్రిష్టప్ప నవంబరు 1, 2014న తుమ్మలకుంట్లపల్లి గ్రామంలో నిర్వహించే జన్మ భూమి – మాఊరు షెడ్యూలు విడుదల కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, నాయకులు సమక్షంలో శ్రీశ్రీశ్రీ ధర్మశాస్తా అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ ము సంకల్పకులు పచ్చార్ల ఆంజనే యులునాయుడు (శ్రీమణికంఠ పత్రిక సంపాదకులు) కు ఆలయ సమీపంలో స్వంత నిధులతో బో రు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్ర మంలో జెడ్ పి.టి.సి.పిట్టా ఓబు ళరెడ్డి, ఎం. పి. పి., ఇస్మాయిల్, ఉప మండలా ధ్యక్షురాలు ఎద్దుల ఇందిరమ్మ, మండల కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, ఎం.పి. టి.సి.లు శంకర నాయుడు, తులసి బాయి, ఉషారాణి, గంగన్న, నాయకులు కోఆప్షన్ మెంబర్ టైల ర్ నిజాం,పిట్ల సుధాకర్, గంటా శ్రీనివాసులు, సూరి, సురేష్, బోర్ వెల్‌రమణ తదితరులు పాల్గొన్నారు.

**ఓ.డి.సి. యం.కొత్తపల్లి అయ్యప్పస్వామి దేవాలయానికి**



**డిసెంబర్ 25న శ్రీశ్రీశ్రీ అవధూత హజరత్ ఓడిసి బాబా జన్మదినోత్సవమునకు రండి.. తరలిరండి...**
**ఇట్లు :**
**ఓడిసి మండల ప్రజలు**

**డిసెంబర్ 25న ద్వితీయ అయ్యప్పస్వామి పంచలోహ విగ్రహ ఉత్సవ మహామండలపూజ**

**మీకు తెలుసా...?**

**కదిరికి నాలుగు కిలోమీటర్ల దూరంలో చిన్న గ్రామాలైన వరిగిరెడ్డిపల్లిలో అయ్యప్ప స్వామి దేవాలయం, కదిరి బ్రాహ్మణపల్లిలో బుగ్గఅయ్యప్ప స్వామి దేవాలయం, ఓడిసి మండలంలో నాయనాకోట గ్రామ సమీప కొండపైన అయ్యప్ప స్వామి గుడి నిర్మించారు.**

## గంధంతో తొమ్మిది అడుగుల "శివుని ప్రతిమ"



కొత్తపల్లి శివయ్య, శ్రీమణికంఠ విలేకరి

ధర్మవరం పట్టణంలోని తేరుబజారులో గల ఆర్యవైశ్య నూతన సత్రంలో శ్రీవాసవి మహిళామండలి వారిచే నిర్వహించిన శివుని అన్నాభిషేకం సహస్ర గౌరీపూజలు అత్యంత వైభంగా జరుపుకున్నానరు. గంధంతో 9 అడుగులు అర్థనారీశ్వరుల విగ్రహాన్ని తమిళనాడు రాష్ట్రానికి చెందిన అంబూరి గ్రామనివాసి సౌందర్ రాజన్ సే తయారు చేయించారు. ఈ అర్థనారీశ్వర విగ్రహదాతలుగా కలవల రాంకుమార్, నరేష్, అధ్యక్షురాలు కశెట్టి అంజనాదేవి, కార్యదర్శిని పాలమాడ రూపరాగిణి కోశాధికారి తోట శశికళలు తెలిపారు. 108 కేజీల అన్నంతో శివునికి అన్నాభిషేకం చేయడం జరిగిందని, 108 గౌరమ్మ ప్రతిమలతో 115 మందిచే సహస్ర గౌరీ పూజలను నిర్వహించారు. అర్చకులు చంద్రశేఖర్ శర్మ, నారాయణమూర్తిలు వేద మంత్రాల మధ్య ప్రత్యేక పూజలను నిర్వహించారు. గంధంతో తయారుచేసిన అర్థనారీ శ్వరుల విగ్రహాన్ని దర్శించేందుకు వేల సంఖ్యలో సాయంత్రం వరకు పట్టణ మహిళలు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ఛైర్మెన్ కోటి లక్ష్మి వెంకటేశ్వర్లు, దేవతా క్రిష్ణమూర్తి, వాసవి మహిళా మండల ఉపాధ్యక్షులు, జయంతి సరళాదేవి, కలపల విజయగౌరి, బండ్లపల్లి సుశీల, సహాయ కార్యదర్శులు కలవల జలజాక్షి, అన్నా రుక్మిణీ, కలవల జయతి,డైరెక్టర్లు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా శివలింగ నాగులు విగ్రహప్రతిష్ట



అనంతపురం జిల్లా ఓ.డి.చెరువు మండలంలోని బత్తినపల్లి ఆశ్రమం సమీపంలో నవంబరు 2న ఆర్టీసి కండక్టర్ గంగులప్ప ఆధ్వర్యంలో శివలింగ, గణపతి, నాగుల విగ్రహాల ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. నవధాన్యాలలో వుంచిన విగ్రహాలకు కర్ణాటక వేదపండితులు నాగరాజు శర్మ, ప్రసన్నకుమార్, గురుపాద స్వామిమరియు ప్రజలు నిర్వహించారు. పంచవృక్షాలు (రావి, వేప, జిమ్మి, జీవి, దేవగన్నేరు) కట్టపై నాగులవిగ్రహ పూజలు నిర్వహించారు. ప్రథమ పూజితుడు వినాయకుడి హెూమంనిర్వహించి మంత్రరోచ్చరణలతో విదూష గణపతి, నాగుల పడగల విగ్రహాలు, శివలింగ విగ్రమ ప్రాణప్రతిష్టలు నిర్వహించి ఘనంగా ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో భక్తాదులు ఏ.వి.ఎన్.శీనా, కే.యి. రామక్రిష్ణ, ఠాగూర్ నాథ్, యానివేషన్ డైరెక్టర్ పచ్చార్ల సురేష్‌నాయుడు , కెమె ర మ్యాన్ ముణి, సత్తి, ఆనంద్, మురళీ తదితరులు దేవతా ప్రతిమలను దర్శించుకున్నారు.

## నిత్యాన్నదానానికి రూ. 2 లక్షలవిరాళం



శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసిం హ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానానికి ఓబుళదేవరచెరువు మండలం కొండకమర్లకు చెందిన భక్తులు నవంబర్ 8వ తేది రూ. 2 లక్షల విరాళం అందజేశారు. కొండకమర్ల వాసులైన ఎద్దుల వెంకటరెడ్డి జ్ఞాపకార్థం భార్య సరోజమ్మ, సూర్యచంద్ర శేఖర్‌రెడ్డిలు విరాళాన్ని అందించారు. ఈ మొత్తాన్ని ఆలయ కార్యాలయంలో ఈవో గురుప్రసాద్‌కు నగదు రూపంలోఇచ్చారు. ఈ సందర్భంగా ఈవో గురుప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం అన్నదానానికి ఉన్నసొమ్ముకు వచ్చే వడ్డీతో భక్తులకు నిర్ణీత సంఖ్యలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు ముందుకు వచ్చి విరివిగా విరాళాలు అందిస్తే మరింత మందికి అన్నదానం చేసే అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓ.డి.చెరువు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఎద్దుల హనుమంతరెడ్డి , ఎద్దుల రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

కొత్తపల్లి శివయ్య, శ్రీమణికంఠ విలేకరి

## అయ్యప్ప పూజకు సామాగ్రి అందజేత



ఓడిసి.: మండలంలోని ఎం.కొత్తపల్లిలో వెలసిన అయ్యప్పస్వామి దేవాలయ పూజకు సామాగ్రిని మండలకో-ఆప్షన్ సభ్యుడు నిజాంవలి అందజేశారు. ఆలయంలో నవంబరు 16 నుండి డిసెంబరు 27 వరకు జరిగే పూజలకు సరిపడా సామాగ్రిని అందించారు. ఈకార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గోపాల్‌నాయక్, తోయరాజ్‌ఖ, సుధాకర్, ఆర్ట్ శ్రీనివాసులు, ముద్దల శ్రీనివాసులు, చంద్రనాయక్‌ఖ, జీవీ రమణ,విశ్రాంత ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి, శివయ్య పాల్గొన్నారు.

# నమస్కార శ్లోకములు

పచ్చార్ల ఆంజనేయులు నాయుడు, ఎడిటర్

1. లోకవీరం మహాపూజ్యం సర్వరక్షాకరం విభుం।
పార్వతీ హృదయానందం శాస్తారం ప్రణమామ్యహమ్ ॥

తా॥ లోకైక వీరులు మహాత్ములచే పూజలందుకొనువారు సకల లోకములను, సర్వవేళలా రక్షించువారు, కోరినవారికి కోరినంత వరములను ప్రసాదించే ప్రభువు పార్వతీదేవి ప్రేమకు సంపూర్ణ పాత్రులు ధర్మాన్ని శాసించి నేర్పించువారు అయిన 'శ్రీధర్మశాస్తా" వారిని నేను నమస్కరించుచున్నాను.

2. విప్రపూజ్యం విశ్వవంద్యం విష్ణుశంబో: ప్రియంసుతం ।
క్షిప్రప్రసాద నిరతం శాస్తారం ప్రణమామ్యహమ్ ॥

తా॥ విప్రులు అనగా మిక్కిలి శ్రేష్టులైన బ్రాహ్మణోత్తములు. అట్టి విప్రులచే పూజింపబడువారు. ఈ విశ్వమంత కొలిచేతివారు, విష్ణు శివుల ప్రియసుతుడు, ఎల్లవేళల తనను శరణు వేడిన వారిని వెంటనే అనుగ్రహించి పాలించువారు అయిన శాస్తావారిని నేను నమస్కరించుచున్నాను.

3. మత్త మాతంగ గమనం కారుణ్యామృత పూరితం ।
సర్వ విఘ్నహరందేవం శాస్తారం ప్రణమామ్యహమ్ ॥

తా॥ మదమెక్కిన ఏనుగు వంటి గంభీరనడక గలవారు భక్తులపై కురిపించువారు, తనను వేడుకొనిన వారికి ఎదురుగ సర్వ విఘ్నములనుర తృట్టిలో తొలగించువారు, సుర్వదేవతా స్వరూపులు అయిన శాస్తావారిని నేను నమస్కరించుచున్నాను.

4) అస్మత్కులేశ్వరం దేవం అస్మశ్చత్రు వినాశనం ।
అన్మదిష్ట ప్రదాతారం శాస్తారం ప్రణమామ్యహమ్ ॥

తా॥ మన కులదైవమై మనలను సదా కాపాడు ఈశ్వరుడు మనలో యుండేటి కామ క్రోధాదులనబడు ఆరు శత్రువులను లేకుండా చేసి, మనలను పునీతులుగా వించగలవారు, మన యిష్టా యిష్టములను తెలుసుకొని కొరవడిలేక వరములను కురిపించు వారు అయిన శాస్తా వారిని నేను నమస్కరించుచున్నాను.

5) పాండ్యేశ వంశతిలకం కేరుళీకేళి విగ్రహం ।
ఆర్తత్రాణ పరందేవం శాస్తారం ప్రణమామ్యహమ్ ॥

తా॥ పాండ్య వంశమునకు తిలకము వంటివారు, కేరళ దేశమున పసిబాలుడై వెలసి ఎన్నో లీలా వినోదములను చూపించి, అచ్చటి వారికి ఆనందమును కల్గించినవారు, ఆపదలో చిక్కుకొని అలమటించే భక్తులను కాపాడులలో సాటిలేనివారు, దేవాది దేవుడు అయిన శాస్తావారిని నమస్కరించుచున్నాను.

6) అరుణోదయ నంకాశం నీలకుండల దారిణం ।
నీలాంబరధరం దేవం వందేహం బ్రహ్మనందనమ్ ॥

తా॥ అరుణోదయ కాంతిలా మెరుస్తుండు వారు, కర్ణములందు నీలి రత్నము పొదిగిన కుండలములను ధరించి యుండువారు, నీల వస్త్రములను ధరించువారు, పరబ్రమ్మమయమైన వారు, బ్రహ్మపుత్రుడు అయిన శాస్తా వారిని నేను నమస్కరించుచున్నాను.

7) చావబాణం వామ హస్తే రౌవ్యవేత్రంచదక్షిణే।
విలసత్కుండల ధరం దేవం వందేహం, విష్ణు నందనమ్ ॥

తా॥ ధర్మహీనులను శాసించు వాడను నేనే అనునట్లు తన కుడిహస్తములో విల్లంబు దాల్చి, ఎడ మరక మందు వెండి దండమునుపెట్టుకొని ధగ ధగమెరిసే మేలుజాతి వజ్రములు పొదిగిన కుండలములు తదితర ఆభరణములు ధరించి ప్రశోభిల్లు వారు, శ్రీమహావిష్ణువు యొక్క ప్రియసుతులు అయిన శాస్తావారిని నేను నమస్కరించుచున్నాను.

8) వ్యాఘ్రూరూఢం రక్తనేత్రం స్వర్ణమాలా విభూషణం ।
వీరపట్టధరం ఘోరం వందేహం శంభు నందనం ॥

తా॥ శత్రువులపై నున్న కోపము వలన ఎరుపెక్కిన నయనములతో వార్లను హతమార్చుటకు బెబ్బులి మీద అమరియుండు వారు, పట్ట బంధము కట్టి రత్నహారములనే కవచములుగా దాల్చి దుష్ట సంహారమొనర్చు వీరాది వీరులు, పరమ శివుని ప్రియసుతులు అయిన శాస్తా వారిని నేను నమస్కరించుచున్నాను.

9. కింకిణ్యోధ్యాణ భూతేశం పూర్ణచంద్ర నిభాననం ।
కిరాతరూప శాస్తారం వందేహం పాండ్యనందనం ।

తా॥ కింకిణికిణికిణి యని శబ్ధం చేసే చిన్ని చిన్ని గజ్జెలు తొడిగిన మేఘాలను నడుమ ధరించి యుండువారు, పూర్ణచంద్రుని కాంతిని పోలిన ముఖవర్చస్సు గలవారు, అతి భయంకరమైన అడవి వీరుని రూపమున నడయాడు వారు, పాండ్యవంశీయులను ఉద్దరించుటకొరకై వారి యిష్టపుత్రుడై యుండి వారిని పావనులు గావించిన వారు అయిన శాస్తా వారిని నేను నమస్కరించుచున్నాము.

10. భూత భేతాళ సంసేవ్యం కాంచనాద్రినివాసినం ।
మణికంఠ మితిఖ్యాతం వందేహం శక్తినందనం ॥

తా॥ భూతభేతాళములు ఎల్లప్పుడు నమస్కరించుచుండు పాదములు గలవారు, కాంతమల శిఖరాన యుండు స్వర్ణ మందిరములో నివసించువారు, మణికంఠుడు అనిలోకులచేర సుప్రసిద్ధముగా కొనియాడబడేవారు, పరాశక్తిని మిక్కిలి ఇష్టమైన పుత్రుడు అయిన శాస్తా వారిని నేను నమస్కరించుచున్నాను.

11. ఓంకార మూర్తి మార్తిఘ్నం దేవం హరిహరాత్మజం ।
శబరీపీఠ నిలయం శాస్తారం ప్రణతోస్మ్యహం ॥

తా॥ ఓంకార మంత్రార్థ స్వరూపులైన వారు, తనను ఆర్థించే వారి కష్టములన్నిటిని తొలగించి కాపాడే కరుణా సాగరులు, లోకములో ధర్మాన్ని నెలకొలుపుటకు, హరిహరుల అభేధమును ఋజువు చేయుటకు హరిహరపుత్రులై ఆవిర్భవించిన వారు, శబరిగిరిని తన ప్రధాన నిలయమై గొనిన వారు అయిన శాస్తా వారిని నేను నమస్కరించుచున్నాను.

12. నక్షత్ర నాథవదనం నాథం త్రిబువనాత్మకం ।
నమితాశేష భువనం శాస్తారం నౌమిపావనం ।

తా॥ తారల మధ్య ప్రశోభిల్లు పున్నమి చంద్రునివలే అందమైన ముఖముగల వారు, త్రిబువనములకు నాథుడైన వారు, ఈ రేడు పదునాల్గు భువనములోని జీవరాసులచే ఆరాధించబడేటి వారు, మహా పవిత్రమూర్తియు అయినట్టి శాస్తా వారినినేను నమస్కరించుచున్నాము.

13. మన్మథాయుద సౌందర్యం మహాభూత నిషేవితం ।
మృతయారసికం శూరం శాస్తారం ప్రణతోస్మ్యహమ్ ॥

తా॥ మన్మధుని బాణములో యుండు తామర పూవు అశోకపుష్పం, మామిడిపూవు, మల్లి, నీలోత్పలం మున్నగు ఐదు దేవతా పుష్పముల ఛాయవంటి దేహకాంతి గలవారు, కైలాస మందుండు ప్రమద గణములు మొదలు సర్వగణములచే విధిగా ఆరాధింపబడువారు, వేటాడులలో మిక్కిలి మక్కువ గలవారు, భువిలోనే అజేయులు వీరులు అయిన శాస్తా వారిని నేను నమస్కరించుచున్నాను.

14. శివప్రదాయినం భక్తదైవతం పాండ్యబాలకం ।
శార్థుల దు:ఖహర్తారం శాస్తారం ప్రణతోస్మ్యహమ్ ॥

తా॥ సర్వ మంగళములను సమకూర్చియిచ్చు వారును, సర్వదా భక్తులచేత ఆరాధింపబడు పరబ్రహ్మస్వరూపులు కారణకార్యర్థమై పాండ్యబాలుడు ఆవిర్భవించి లీలా వినోదములు సలిపిన వారు, ఘోర వ్యాఘ్రములకు సైతం దు:ఖములను పోగొట్టువారు అయిన శాస్తా వారిని నేను నమస్కరించుచున్నాను.

15. వారణేంద్ర నమారూఢం విశ్వత్రాణ పరాయణం ।
వేదే ద్భాసి కరాంభోజం శాస్తారం ప్రణతోస్మ్యహమ్ ॥

తా॥ ఇంద్రుని వాహనమగు ఐరావతమునకు సమమైన ఏనుగుపై ఎక్కి కూర్చిని యుండు వారు, విశ్వమంతయు తన కరుణా విలాసములచే పాలించి ఆనందించువారు, సకల వేదశాస్త్రమత తంత్ర గ్రంథములను కరకమలము నందు దాల్చి సంతసించు వారు అయిన శాస్తా వారిని నేను నమస్కరించుచున్నాను.

16. యక్షిణ్యభిమతం పూర్ణ పుష్కళావరి సేవితం ।
క్షిప్రప్రసాద నిరతం శాస్తారం ప్రణతో స్మ్యహమ్ ॥

తా॥ మంత్రశక్తితో పలు అరుదైన పనులను సాధించే యక్షిణులకు అత్యంత ప్రతిపాత్రులు, సదా తనను సేవించు పూర్ణా పుష్కళా యను ఇరువురు దేవియర్ల ప్రేమ పాత్రులు, కళ్యాణ రూపుడైయున్నతను ఆరాధించి మ్రొక్కులు తీర్చేవారందరి కోర్కెలను కొరవడిలేక కోరుకున్న క్షణమే ప్రసాదించి ఆనంద పరచు వారు అయిన శాస్తా వారిని నేను నమస్కరించుచున్నాను.

17. త్రియంబక పురాధీశం గణాధిప నమన్వితం ।
గజారూఢ మహంవందే శాస్తారం కులదైవతమ్ ॥

తా॥ త్రియంబక పురమనబడు దివ్య స్థానమునకు అధిపతియగు, గణాధిపుడైన గణపతితో సమముగా కైలాసము నందుండు వారు, ఏనుగు మీదెక్కి వచ్చి భక్తుల కోర్కెలను తీర్చువారు, మన కులదైవ సమానులు అయిన శాస్తా వారినినేను నమస్కరిస్తున్నాను.

18. శివ వీర్య సముధ్భూతం శ్రీనివాసతనుర్భవం ।
శిఖివాహానుజం వందే మహారోగ నివారిణం ॥

తా॥ శివుని వీర్యముతో ఉధ్భవించిన వారు, శ్రీనివాసుని తనువు నుండి ఆవిర్భవించిన వారు, కుమార స్వామి యొక్క ప్రియ సోదరులు, మహామ్మారి వంటి మహారోగములను గూడా మాపిజేయగలవారుఅయినశాస్తా వారినినేను నమస్కరించుచున్నాను.

19. యన్యదన్వంతరీర్మాతా పితారుద్రోభిషక్తమ:।
తం శాస్తారమహంవందే మహావైద్యం దయానిధిమ్ ॥

తా॥ లోకులకు అమృతమును పంచి పెట్టిన అపరు ధన్వంత్రియగు మహావిష్ణువును తల్లిగాను, వైద్యుల కెల్ల వైద్యనాథుడైన పరమేశ్వరుని తండ్రిగాను పొందిన మహావైద్యోశ్వరులు, దయానిధియు అయినట్టి శాస్తా వారిని నేను నమస్కరించుచున్నాను.

20. భూతనాథ సదానంద సర్వభూత దయాపర।
రక్ష రక్ష మహాబాహెూ శాస్త్రేతుభ్యం నమోనమ:

తా॥ భూత ప్రేత పిశాచములకు నాథుడై వాటి శల్యమును అరికట్టి పాలించు ఓ భూతనాథ సదా ఆనంద చిత్తములో యుండు వాడా, సృష్టిలోని సర్వభూతరాశుల యందు ఎనలేని దయగల్గిన పరాత్పరా, పై చెప్పబడిన రీతిగాను, ఇంకను నామతికందని పలు దివ్య శక్తులు గల్గిన శక్తిపుత్రా ! హేధర్మాశాస్తా మిమ్ములను త్రికరణ శుద్ధిగా నమస్కరిస్తున్నాను. బాహుబలమునిండిన ఓమహాప్రభో ! మమ్ములను సదా రక్షించిపాలించవలెను.

స్వామియే శరణం అయ్యప్ప స్వామియే శరణం అయ్యప్ప.

# ఘనంగా మన గుడి పూజలు



ఓ.డి.సి. అయ్యప్పస్వామి గుడిలో 'మనగుడి' పూజలు చేస్తున్న దృశ్యం

అక్టోబర్ 28 మంగళవారం టీ.టీ.డి., రాష్ట్ర దేవాదాయ శాఖ సంయుక్తంగా నవంబరు 6న కార్తీక పౌర్ణమి రోజు ఆంధ్ర, తెలంగాణలో నిర్వహించే మనగుడి కార్యక్రమాలకు సంబంధించిన సారెకు తిరుమల శ్రీవారి పాదాల చెంత పూజలుచేశారు. కంకణాలు, పసుపు కుంకుమ, సారెను చేడి ఆంజనేయస్వామి ఆలయం, గర్భాల య మూలమూర్తి పాదుల చెంత పూజలు చేశారు. అనంతరం ఈఓ గోపాల్ మాట్లాడుతూ...రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే 54 వేల ఆలయాలకు శ్రీవారి సారె తరలిస్తున్నట్లు తెలిపారు. మారు మూల గ్రామాల్లో ధూపదీపనైవేద్యాలకు, నిత్య కైంకర్యాలకు నోచు కోని ఆలయాల్లో కూడా నిత్యపూజ కార్యక్రమం సాగేలాచూడడమే 'మనగుడి' నిర్వహించేందుకు టి.టి.డీ. సహకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హిందూధర్మ ప్రచారపరిషత్ ప్రత్యేకాధికారి రఘునాథ్ ఆలయ డిప్యూటీ ఈఓ చిన్నం గారి రమణపాల్గొన్నారు.

**ఘనంగా 'మనగుడి'** : ఓడిసీలో యం. కొత్త పల్లి బండపైన వెలసిన శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో నవంబరు 6న కార్తీక పౌర్ణమి గురువారం మనగుడి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులునాయుడు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టి.టి.డీ.వారు పంపిన కంకణాలు, ప్రసాదాలు, పసుపు, కుంకుమలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథులుగా హాజరైన తహసీల్దార్ లక్ష్మీనా యక్ మాట్లాడారు. టి.టి.డి. హిందూధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'మనగుడి' కార్యక్రమం ఎంతో పవిత్రమైనదన్నారు. ప్రతి ఒక్కరూ తనదైనంది నజీవితంలో కొంత సమయంల ఆలయాల్లో గడపాలని, తద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఆర్.కె. వెంకట రెడ్డి,వీఆర్వో వాసుదేవరెడ్డి, గ్రామకార్యదర్శి గోపాల్నాయక్, పోలీస్ సిబ్బంది గౌడ్, సేవకులు సత్తినాయక్, కస్తూరిబా బాలికల పాఠశాల విద్యా ర్థులు 200 మంది ఉపాధ్యాయినిబృందం పాల్గొని భక్తి శ్రద్ధలతో ఆలయంలో పూజలు చేశారు. అంతకు మునుపు కదిరి లక్ష్మీనరసింహ స్వామి దేవాల యంలో ఆలయ అధికారి హరిప్రసాద్, జిల్లా ధర్మాధికారి శ్రీపాదా వేణు, కదిరి పట్టణ కార్యదర్శి శేషు ఆర్ట్స్, ఆర్.డి.ఓ. రాజశేఖర్ సిబ్బంది పాల్గొని 'మన గుడి' పోస్టర్లను విడుదల చేసి టిటిడీ పంపిణిచేసిన పూజాసామాగ్రి బ్యాగులను గ్రామీణ భక్తభజన సంఘాల ప్రతిని ధులకు అందజేశారు.

కొత్తపల్లి శివయ్య, శ్రీమణికంఠ విలేకరి

# యేసు లోక రక్షకుడు

**2000 సంవత్సరాల కిందట డిశంబరు 24వ తేది అర్ధరాత్రి ఏసుక్రీస్తు జన్మించారు. అందుచేత ఆ మరునాడు అనగా డిసెంబరు 25వ తేదీ క్రిస్మస్‌డే పండుగని వైభవంగా జరుపుకుంటున్నారు.**





కొత్తపల్లి శివయ్య, శ్రీమణికంఠ విలేకరి

ప్రపంచ దేశాల్లో జరుపుకుంటున్న పండుగలలో క్రిస్మస్ పండుగ ప్రధానంగా వుంది. ఈ పండుగ క్రైస్తవులకు యేడాదిలో ఒకసారి జరుపుకునే అతి పెద్ద పండుగ. క్రిస్మస్ ప్రతి సంవత్సరం డిసెంబరు 25వ తేది జరుపుకుంటారు. డిశంబరు 25 క్రిస్మస్, జనవరి 14 మకర సంక్రాంతి పండుగలు యథా ప్రకారంగా మాసాలు, తారీఖులు మార్పు లేకుండా జరుపుకునే పండుగలు. ఈ పండుగను క్రిస్మస్, ఈవ్, క్రిస్మస్, బాక్సింగ్ దినం అనే మూడు రోజులుగా జరుపుకుంటారు. ఇవి ప్రతి సంవత్సరం డిశంబరు 24,25,26 తేదీల లో వస్తాయి.

ఆనాదిగా పలువరు రచించిన చరిత్ర కథనాల ప్రకారం జీసస్ ఒక పశువులశాలలో, పశువుల మధ్యలో పుట్టాడని, జన్మించగానే ప్రభుతు తల్లి మేరీమాత, యేసును వస్త్రాలతో చుట్టి వారున్న ధర్మశాలలో ఖాళీ లేనందున పశువుల పాకలోనే ఉంచవలసి వచ్చిందని పవిత్రమైన బైబిల్ ద్వారా తెలుస్తోంది. యేసు పుట్టిన రోజు రాత్రి అతనికి ప్రక్కనున్న పొలాల్లో కొంత మంది పశువుల కాపరులు తమ గొఱ్ఱెల మందకు కాపలా కాస్తున్నారు. అదే సమయంలో అద్భుత వెలుగుతో ఒక దేవదూత నింగి నుంచి కాపర్ల ముందుకు దిగివచ్చాడు. ఆ దేవదూత చుట్టూ ఉన్న వెలుగుకు గొఱ్ఱెల కాపరులు క్షణంలో భయపడ్డారు. దేవదూత వాళ్ళలో భయపడకండి అంటూ, ఇదిగో మీ కోక సంతోషకరమైన శుభవార్త. ఈ సుదినం బెత్లెహేంలోని ఒక పశువుల పాకలో 'లోకరక్షకుడు' జన్మించాడు. యేసు అందరికీ ప్రభువు. ఒక పసికందు పొత్తి గుడ్డలో కప్పబడి పశువుల తొట్టెలో పడుకొని ఉంటాడు. ఇదే మీకు ఆనవాలు. దేవదూత ఇలా చెబుతుండగా పొలమంతా దేవదూతలతో నిండిపోయింది. వాళ్ళంతా దేవుని స్తుతి గీతాలు పాడి మాయమయ్యారు. గొర్రెల కాపరులు వెనువెంటనే తొట్టిలో పడుకొని ఉన్న శిశువును చూశారు.

అలా 2000 సంవత్సరాల క్రితం డిశంబర్ 24వ తేది అర్థరాత్రి ఏసుక్రీస్తు జన్మించారు. అందుచేత ఆ మరుసటి రోజు అంటే డిశంబరు 25వ తేది క్రిస్మస్ జరుపుకుంటున్నారు.

ఈ క్రిస్మస్ పండుగకు క్రైస్తవులు తమ గృహాలను, చర్చిలను సుందరంగా అలంకరిస్తారు. వెదురు దబ్బలతో, రంగు కాగితాలతో ఒక పెద్ద నక్షత్రాన్ని తయారుచేసి ఇంటి పైకప్పు మీద ఎత్తులో పెడతారు. రాత్రి వేళల్లో దీపాలంకరణలతో గృహాలు, చర్చిలు అందంగా కన్నులవిందు చేస్తాయి. ప్రతి ఇంట్లో ఒక క్రిస్మస్ చెట్టును ఏర్పాటు చేసి గ్రీటింగ్‌లు అలంకరిస్తారు. క్రిస్మస్ పండుగ ప్రత్యేకత. ఈ చెట్టును రంగు రంగుల కాగితాలతోనూ, కాగిపు నక్షత్రాలతోను, చిన్న గంటల క్రిస్మస్ కిందటి రాత్రి శాంతాక్లాజ్ (ఫాదర్ క్రిస్మస్) ఆకాశం నుండి ధ్రువపు జింకలు లాగే బండిలో వచ్చి పిల్లలకు బహుమతులు ఇస్తారని నమ్ముతారు. క్రిస్మస్ రోజున బంధువుల ఇళ్లకు, మిత్రులకు ఇళ్ళకు వెళ్లి ప్రేమాభిమానాలతో క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పుకోవడం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది.

## ఏసుక్రీస్తు చివరి ఏడు మాటలు :

తన తండ్రి యెహోవాతో

1. తండ్రీ వీలేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుము (లూకా: 23:24)

సిలువపై తన ప్రక్కన ఉన్న నేరస్థులతో

2. నేడు, నీవు నాతో కూడా పరదైసంతో ఉండుదువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాను (లూకా 23-40)

తల్లి మరియతో శిష్యుడు యెహోసుతో

3. అమ్మా, ఇదిగో నీ కుమారుడు (యెహోసును చూపిస్తూ) ఇదిగో నీ తల్లి (మరియాను చూపిస్తూ) (యోహాను 19:26-27)

4. ఎలోయీ. ఎలోయీ సబక్తానీ (నా దేవా నా దేవా నన్ను చెయ్యి విడిచితివి ) మత్తయి (27:46) మార్కు (15:34)

చివరి ఘడియలు సమీపిస్తున్నప్పుడు

5. నేను దప్పిగొనుచున్నాను (యోహాను 19:28)

6. ఇక సమాప్తయినది ( యోహాను 19:30)

చిట్టచివరి గా

7. తండ్రీ నీ చేతికి నా ఆత్మను అప్పగించుచున్నాను (లూకా 29:46)

## సర్వలోకానికి రక్షణ యేసే :

ఏమంటే, ఆయన మనల్ని పేరు పెట్టి పిలిచారు. అందుకు ఆయనకు మనం స్తోత్రాలు తెలపాలి. మరో విషయం ఏమంటే ఆయన మన కంటే ముందుగా వెళ్లుతాడు. ఆయన ఉద్దేశించి, నిర్దేశించిన బాధ్యతను నమ్మకంగా నేరవేర్చాలి. అందుకే మనకంటే ముందుగా వెళుతున్నాడు. ధైర్యం చెప్పాలి. ' ప్రభువా నీవు నా కన్నా ముందుగా వెళుతున్నావని తెలిపినందుకు స్తోత్రాలు ' అని చెప్పాలి.

మరోక విసయం ఏమంటే నువ్వు ముందుగా వెళుతుంటే.. ఆయన ఇత్తడితలు పూలు, ఇనుప గొలుసులను విడగొడతాడు. తుత్తునియలు చేస్తాడు. ఆ విషయం మరచిపోకూడదు. ఇప్పుడు ఒక్కసారి మననం చేసుకుందాం. ఆయన పేరు పెట్టి పిలిచారు. మనకన్నా ముందుగా వెళతాడు. మనకు అడ్డుగా వచ్చే ఎలాంటి అడ్డంకాలైన తొలగిస్తాడు. భయం వద్దు. జంకు వద్దు ముందకు వెళదాం. నిర్ణయం తీసుకుందాం. ప్రభు నాకిచ్చిన వాగ్ధానం బట్టి వందనాలు.

అందుకే యేసు అన్నాడు " మీరు వెళ్లి సమస్త జనులను శిష్యులుగా చేయండి. తన బిడ్డలుగా మారేటట్లు మీ సాక్ష్యాలు. జాగ్రత్త చేసుకోవాలి. దేవునికి వందనాలు...

క్రైస్తవ సోదరుడు - అమూల్య మినిస్ట్రీస్, నాగార్జున సాగర్.

# గుండెపోటుతో గురుస్వామి కన్నుమూత

గుండెపోటుతో అయ్యప్పదీక్ష గురుస్వామి మృతి చెందిన సంఘటన ఈ నవంబర్ 25న చోటుచేసుకుంది. మృతుడి కుమారులు లక్ష్మీపతి, శ్రీనివా సులు తెలిపిన వివరాల ప్రకారం, మండల కేంద్రానికి చెందిన గురుస్వామి వెంకటరమణ మంగళవారం రాత్రి అయ్యప్ప మాలధారుడు రాఘవయ్య ఇంట్లో బిక్షకు వెళ్లారు. బిక్ష చేసి మెట్లు దిగుతుండగా ఒక్కసారిగా గుండెపోటు వచ్చి కుప్పకూలారు. గమనించిన స్థానికులు అంబులెన్సులో కదిరికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించారు. ఆయన ఈసారితో 24 సార్లు అయ్యప్ప మాల వేశారు. వెంకటరమన మృతి పట్ల మండలంలోని జెడ్.పి.టి.సి. పిట్టా ఓబుళరెడ్డి, వై.ఎస్.ఆర్.పార్టీ నాయకులు కోళ్ల క్రిష్ణారెడ్డి, టి.డి.పి. పిన్ను నరసింహబాబు, పురుషోత్తంరెడ్డి, శ్రీధర్మశాస్త్రా అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు, గంగులప్ప గురుస్వామి, లక్ష్మీనరుసు, కదిరి మాలధారులు రామచంద్ర రాయల్ గురస్వామి, తుమ్మల భాస్కర్, శశీధర్‌రెడ్డి, టెలిపోన్ లక్ష్మీనా రాయణ, అప్పల్ల, ఆవుల శీనా, రామకోటి వాల్మీకి వెంకటేష్, కుసుమ వారిపల్లి రమణ, తదితర కదిరి , ఓ.డి.సి. రాఘవయ్య, టైలర్ రాము, కిష్ట, గోపాల్‌నాయక్, రామక్రిష్ణ నాయక్,రమేష్, మాలాధారులు గురు స్వామి కుటుంబీకులకు అయ్యప్పకృప ఉం డాలని ప్రార్థించారు.



# కదిరిలో డిశంబరు 10 నుండి 11 వరకు మండలపూజలు

శ్రీకాంత్ కోడూరు, శ్రీమణికంఠ ప్రతినిధి

అనంతపురం జిల్లా కదిరి పట్టణం శివాలయం సమీపంలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధిలో డిశంబరు 10 నుండి 11 వరకు 38వ మండల పూజా కార్యక్రమాలు నిర్వహిం చనున్నట్లు కమిటీ అధ్యక్షు, కార్యదర్శులు డా॥ శంకరయ్య, కె.వి.రమణ, శ్రీమనికంఠ పత్రిక ప్రతినిధితో పేర్కొన్నారు. అందకు ముందు నవంబర్ 15వ తేదీన ఆలయ నూతన కమిటిని ఎంపిక చేసారు. గౌరవాధ్యక్షులుగా శ్రీ సుబ్బరాజు గుప్త (అడ్వకేట్), అధ్యక్షులుగా : డా॥జి. శంకరయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీతాయి సుదర్శన్, శ్రీ పచ్చిపులుసు నరేంద్రబాబు, శ్రీ జొన్నా నాగరాజు గారు, శ్రీ బంద్రేవు రఘునాథ్‌రెడ్డి, న్యాయసలహాదారులుగా శ్రీ పి.వి.ప్రసాద్ (అడ్వకేట్), కార్యదర్శి: శ్రీ కె.వి.రమణ, ఉపకార్యదర్శులుగా : శ్రీ సంగా క్రిష్ణ, సంయుక్త కార్యదర్శిగా శ్రీపిడుగు రవీంద్రబాబు, కోశాధికారిగా : శ్రీ యం. రామలింగేశ్వరరావు, కార్యనిర్వాహక కార్యదర్శిగా :శ్రీ కటికెల రమేష్‌బాబు, కార్యనిర్వాహక సభ్యులుగా : శ్రీ తలుపుల గంగాధర్, శ్రీ కె.నాగేంద్రప్రసాద్, శ్రీ సి. వసంతకుమార్, శ్రీ యన్.వి. ప్రసాద్, శ్రీ జి. శివరాం, శ్రీ యస్. సోమ్లా నాయక్, శ్రీ తాయి ప్రభాకర్ గుప్త, శ్రీ పోసా వాసు, శ్రీ ఆర్. శివశంకరరెడ్డి, శ్రీ పోలేపల్లి విష్ణు, శ్రీ కె.హనుమ ం తరెడ్డి, శ్రీ కురాకుల లక్ష్మయ్య, శ్రీ యం. క్రిష్ణయ్య, ప్రచార కార్యదర్శిగా : శ్రీ పి. ఆంజనేయులు నాయుడు, ఆడిటర్‌గా : శ్రీ మిట్టా రాఘవేంద్రగుప్తలను ఎంపికచేసి, నవంబర్ 17న ఆలయంలో పూజారి తులసీస్వామిచే ప్రమాణ స్వీకారం చేయిం చారు. అనంతరం మండలపూజ కార్యక్రమాల షెడ్యూలును విడుదల చేశారు. 10న చవితి బుధవారం ఉదయం నుండి కన్నెపూజ (మొదటిసారి మాలధరించిన భక్తులు) గురుస్వామితో పూజలు నిర్వహిస్తారన్నారు. 11న పంచమి గణపతి, సుబ్రహ్మణ్యం, అయ్యప్పస్వామిలకు పూజలు నిర్వ హించి, ఉదయం 11 గం॥లకు 18 సార్లు మాలధరి ంచిన గురుస్వాములకు 'గురుపూజ' కుఆర్యక్రమం అనంతరం 3 గం॥లకు అయ్యప్పస్వామి రథోత్సములో పురవీధులగుండా ఊరేగింపు నిర్వహిస్తారన్నారు.

### అగ్నిగుండ ప్రవేశం :

11వ తేది రాత్రి 9 గం॥లకు రథోత్సవం ముగించుకొని దేవస్థానానికి చేరుకుంటుంది. అగ్నిగుండం ఏర్పాటు చేసి వుండడం జనార్ధన గురుస్వామి శిష్యుల్లో ఒకరైన సత్తిస్వామి ద్వితీయ కుమారుడు జయస్వామి ప్రతి యేడు అగ్నిగుండం పూజ నిర్వహించే ప్రకారం కొనసాగించి స్వామియే శరణ మయ్యప్ప అంటూ శరణములతో భక్తులు జయస్వామి అగ్నిగుండ ప్రవేశాన్ని అనుసరిస్తూ మాలధారులు గుండంలో దిగడంతో అయ్యప్పస్వామిని స్మరించుకుంటూ శరణఘోషలతో కొనసాగిస్తారు.తులసి స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో మండల పూజ ముగుస్తుందన్నారు. అన్నదాన కార్యక్రమములు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

# భక్తాదుల దర్శనార్థం అయ్యప్పస్వామి విగ్రహం ఏర్పాటు



డప్పు వాయిద్యాలతో ఊరేగింపు



ఓబుళదేవరచెరువు:

నవంబరు 17 మండలంలోని యం.కొత్తపల్లి బండపైన వెలసిన శ్రీశ్రీశ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో భక్తాదుల దర్శనం కోసం సోమవారం అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనే యులు నాయుడు తెలిపారు. గత సంవత్సరం మండలంలోని ఎస్సీకాలనీకి చెందిన ముద్దల శ్రీనివాసులు 16 కేజీల పంచ లోహ అయ్యప్పస్వామి పంచలోహ ఉత్సవ విగ్రహాన్ని ఆలయానికి అందించినట్లు తెలిపారు. కదిరి అయ్యప్పస్వామి దే వాలయం భద్రప రచి ప్రస్తుతం కా ర్తీక ఆఖరు సోమ వారం ప్రత్యేక పూజ లు నిర్వహించి పుర వీధుల గుండావాహ నంలో అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహానికి పూల మాలలతో అలంకరించివాయిద్య, డప్పులతో ఊరే గింపు ఆలయంలో మండల, గ్రామీణ అయ్య ప్ప మాల ధారులు, భక్తుల దర్శనానికి ఏర్పాటు చేసి జనవరి 14 మకర జ్యోతి వరకు పూజలందు కుం టారని తెలిపారు.

విగ్రహానికి టిన్నూ విద్యాసదన్ పాఠశాల కరస్పాండెంట్ మల్లికార్జునరెడ్డి, ప్రిన్స్‌పాల్ లిస్సీ, ఉపాధ్యాయులు, విద్యార్ధులు, ఎల్.ఐ.సి. గోవిందరెడ్డి, టైలర్‌రాము ప్రత్యేక పూజలు చేశారు.

# హరహర మహాదేవ...

## ఫిబ్రవరి 17న మహాశివరాత్రి



మాఘ బహుళ చతుర్ధశినాడు వచ్చే మహాశివరాత్రి రోజు శివాలయాలన్నీ శివనామస్మరణతో హోరెత్తిపోతాయి. నామ స్మరణతోనే సమస్త పాపాలూ హరించి సర్వశుభాలూ చేకూర్చే ఆ ఉమావల్లభుడిని సేవించి తరించడానికి చిన్నాపెద్దా అందరూ పోటీపడతారు. సాధారణంగా ప్రతి నెలా వచ్చే 'మాస శివరాత్రి' కన్నా మాఘమాసంలో వచ్చే మహాశివరాత్రే కైలాసనాథునికి ఎంతో ఇష్టమైనది. శివరాత్రి నాడు చేసే పూజలకు, యజ్ఞయాగాదులకు, ఉపవాసాలకు, జాగారణకు ఎంతో విశిష్టత ఉంది. శివుడు లింగరూపంలోఆవిర్భవించిన మహాశివరాత్రి ముల్లోకాలకు పరమపవిత్రమైన రోజు.

మహేశ్వరుడు నిర్గుణ నిరాకార పరబ్రహ్మ స్వరూపమై విశ్వమంతా వ్యాపించాడు.తన సహజ లక్షణాలతో నిరాకారుడయ్యాడు. భక్తులను అనుగ్రహించేందుకు, సుగుణాకర, నిర్గుణాకారాల ప్రతిరూపంగా లింగరూపంలో ఆవిర్భవించాడు. మహాదేవుడు లింగ రూపంలో అవతరించడం వెనుక ఓ కథ ప్రచారంలో వుంది.

ఒకసారి బ్రహ్మ, విష్ణువుల మధ్య ఎవరు గొప్ప ?అన్న ప్రశ్న తలెత్తింది. తామిద్దరిలో ఎవరు గొప్పో తేల్చుకోవడానికి తీవ్రంగా పోటీపడ్డారు. వీరి పోటీని గమనించిన మహాశివుడు వారికి ఓ గుణపాఠం చెప్పాలనిఅనుకున్నాడు. మాఘ చతుర్ధశినాడు జ్యోతిర్లింగంగా బ్రహ్మ, విష్ణువుల మధ్య ఆవిర్భవించాడు. ఆ ఇద్దరూ తమ మధ్య ఉన్న పోటీని పక్కనపెట్టి ఆ లింగం ఆది, అంతాలను తేల్చుకునే పనిలో నిమగ్నమయ్యారు. విష్ణుమూర్తి వరాహరూపం దాల్చి ఆ జ్యోతిర్లింగం అడుగు భాగం దాకా వెళ్లగా, బ్రహ్మ హసం రూపం దాల్చి ఆకాశం అంతా వెదికాడు.వారు ఎంత ప్రయత్నించినా ఆ జ్యోతిర్లింగం ఆది, అంతాలను మాత్రం కనుక్కోలేకపోయారు.చివరికి తమను క్షమించమని బ్రహ్మ, విష్ణువులు ఆదిబిక్షవును శరణువేడారు. వీరి ప్రార్ధనలను మన్నించిన పరమశివుడు నిజరూపంలో వారికి సాక్షాత్కరించాడు. ఆ ఆదిదేవుణ్ణి వేనోళ్ల కీర్తిస్తూ బ్రహ్మ, విష్ణువులు భక్తితో పూజించారు. వారు పూజించిన ఆపర్వదినమే 'మహాశివరాత్రి' అయింది.

**లింగోద్భవకాలం :**

మన సంప్రదాయంలోని పండుగలన్నింటి కన్నా 'మహాశివరాత్రి' పర్వదినం ప్రత్యేకమైనది. పవిత్రమైన ఆధ్యాత్మిక తత్వాన్ని బోధిస్తుంది. ఈరోజు విశేషమైన సమయం లింగోద్భవకాలం. ఇది రాత్రి పదకొండున్నర నుంచి అర్ధరాత్రి ఒంటిగంట వరకూ ఉంటుంది. ఈ సమయంలో నిర్మల మనస్సుతో పవిత్రమైన శివపంచాక్షరి జపించాలి. రోజంతా ఉపవాసం ఉండి లింగాకారంలో ఉన్న పరమేశ్వరుడికి భక్తితో పూజలు నిర్వహించాలి. లింగాకారుడిని మొదటిజాములో పాలతోనూ, రెండువ జాములో పెరుగులోనూ అభిషేకించాలి. మూడవ జాములో నెయ్యితోనూ, నాల్లవజాములో తేనేతోనూ అర్పించాలి. ఈ రోజు లక్షబిల్వార్చన చేసినట్లయితే విశేష పుణ్యం లభిస్తుంది.

**ఈ రోజు ఏం చేయాలంటే...**

తెల్లవారుజామునే లేచి తలస్నానం చేసి తెలుపు రంగు దుస్తులు ధరించి పూజకు అన్నీ సిద్ధం చేసుకోవాలి. పువ్వులు, మారేడుదళాలు సిద్ధం చేసుకోవాలి. సాయంత్రం ఆరుగంటల నుండి మరుసటి రోజు ఉదయం ఆరు గంటల వరకూ ఆ విశ్వేశ్వరుడిని భక్తితో పూజించుకోవాలి. పూజను ప్రారంభించే ముందు శివ అష్టోత్తరం, శివపంచాక్షరీ స్తోత్రం, శివసహస్రనామాలను పారాయణం చేసుకోవాలి. వీలుంటే శివాలయాల్లో రుద్రాభిషేకం, పూజలు నిర్వహిస్తే అనుకున్న కార్యాలు నిర్విఘ్నంగా పూర్తవుతాయి.

**దీపారాధన...**

ఈ రోజు చేసే దీపారాధనలో ఐదు ప్రమిదలను వాడాలి. ఒక్కొక్క ప్రమిదలో రెండు వత్తులు చొప్పున పదివత్తులు వెలిగించాలి. వీటిని పంచహారతి అని అంటారు. వీటిని వెలింగించడానికి ఆవునెయ్యి అన్ని విధాలా మంచిది.ఇది లభించకపోతే నువ్వుల నూనెను మాత్రమే ఉపయోగించాలి. నుదుటున విభూదిని ధరించి ' ఓం నమశ్శివాయ' అనే శివపంచాక్షరీ మంత్రాన్ని 108 సార్లు జపించి, ఆ తరువాత దీపారాధన చేయాలి. ఈ విధంగా శివనామాన్ని జపించడం వలన కైలాసప్రాప్తి లభిస్తుందని భక్తులు నమ్ముతారు. పూజ చేసే సమయంలో రుద్రాక్షమాల ధరించి, పడమరవైపు కూర్చుంటే మరింత మంచి ఫలితాన్ని పొందవచ్చు. పెళ్లికాని వారు శివునికి ఎర్రటి ప్రమీదలతో దీపాలను వెలిగిస్తే గుణవంతుడైన భర్త లభిస్తాడని భక్తులు నమ్ముతారు. అదే విధంగా పెళ్లయిన స్త్రీలు ఎర్రటి ప్రమిదలలో దీపారాధన చేసినట్లయితే దీర్ఘసుమంగళిగా జీవిస్తామని విశ్వసిస్తారు.

**అశ్వమేధయాగ ఫలం :**

మహాశివరాత్రి రోజు శివాలయాల్లో శివకల్యాణం, 108 బిందెలతో రుద్రాభిషేకం చేస్తే ఓ అశ్వమేధయాగం చేసిన ఫలం దక్కుతుంది. అదే విధంగా చేసినట్లయితే దారిద్ర్యం, అనార్యో సమస్యలు తొలగిపోతాయి.

**ప్రసాదం ఇంటికి తీసుకెళ్లకూడదు :**

భృగమహర్షి శాపాన్ని అనుసరించి ముక్కంటికి ప్రసాదార్హత లేదని శివధర్మ సంగ్రహం అనే గ్రంథం చెబుతోంది. పరమేశ్వరునికి ఏ పదార్థాన్నైనా ఆలయాల్లో నైవేద్యంగా పెట్టవచ్చు. కానీ ఈ ప్రసాదాన్ని మాత్రం ఇంటికి తీసుకెళ్లకూడదు. ప్రసాదాన్ని గుడిలో పంచేయాలి. వాస్తవానికి శివుని ప్రసాదాన్ని గుడిలోని నందివద్దనే విడిచి రావాలని పురాణాలు చెబుతున్నాయి.

**రుద్రాభిషేకం :**

మహాశివరాత్రి రోజు ఆ మహాదేవునికి పదకొండు లీటర్ల ఆవు పాలు, ఆవు నెయ్యితో మహన్యాసాన్ని నిర్వహిస్తే విశేషమైన ఫలితాన్ని పొందవచ్చు. ఈ రోజు రుద్రాభిషేకం నిర్వహించి పదకొండుమంది వృద్ధ దంపతులకు అన్నదానం, వస్త్ర, దక్షిణాలను దానంగా ఇచ్చిన వారింట లక్ష్మీదేవి నిత్యం కొలువు తీరుతుంది. ఈ రోజు గోదానం, క్షీరదానం చేసినట్లయితే పదివేల సంవత్సరాలు శివుని సాన్నిధ్యంలో గడిపే అదృష్టం లభిస్తుంది.

**దీర్ఘాయుష్షు :**

ముక్కంటికి వేలు, లక్షలు ఖర్చుపెట్టి పూజాదికాలు నిర్వహించవలసిన అవసరం లేదనీ, మహాశివరాత్రి రోజు భక్తితో ఒక్క పువ్వు సమర్పించిన ఆయురారోగ్యాలనూ, దీర్ఘాయుష్షను పొందవచ్చని పురాణాలు చెబుతున్నాయి. పెరటిలో పూసిన పూలతో భోళాశంకరుడిని పూజిస్తే శాశ్వతంగా శివసన్నిధిలో నివసించే భాగ్యం కలుగుతుంది. శివునికి పెరటి పూల కంటే కూడా అడవి పూలంటే మహా ఇష్టం. మహాశివరాత్రి రోజు వీలుంటే అడవి నుంచి పూలు సేకరించి తీసుకువచ్చి ఆయన్ను అర్పిస్తే ఊహించని ఫలితాన్ని సొంతం చేసుకోవచ్చు. శివునికి సమర్పించే ఏ పువ్వుకైనా తొడిమ తప్పకుండా ఉండాలి. శివభక్తులు ఈ విషయాన్నితప్పనిసరిగా గుర్తు పెట్టుకోవాలి.

**ఒక్కోపువ్వుకూ ఒక్కో ఫలితం :**

శివరాత్రి రోజు మనకు తెలియకుండానే పరమేశ్వరుడిని రకరకాల పూలతో పూజిస్తాం. ఒక్కో పువ్వుతో పూజిస్తే ఒక్కో ఫలితాన్ని పొందవచ్చు.

- బిల్వదళాలతో పూజిస్తే కైలాసవాసం ప్రాప్తిస్తుంది.
- దర్భపూలతో పూజిస్తే స్వర్ణలాభం పొందవచ్చు.
- తెల్లనిమందారపూలతో అర్పిస్తే అశ్వమేధ యాగం చేసిన ఫలం దక్కుతుంది.
- తామరలతో పూజిస్తే పరమపదగతి కలుగుతుంది.
- గన్నేరు పూలంటే శివునికి ఎక్కువ ఇష్టం. ఆరోజు మొత్తంలో ఏ సమయంలోనైనా ఆ పూలతో ఆయనని పూజించవచ్చు.
- మల్లెపూలను రాత్రి సమయంలోనూ, జాజివూలను మూడవ జాములోనూ సమర్పిస్తే సర్వశుభాలు కలుగుతాయి.
- పొగడపూలతో శివుడిని అర్చిస్తే శాశ్వత కైలాసం లభిస్తుంది.

**పూజాఫలం :**

కోరుకున్న స్త్రీని భార్యగా పొందాలనుకునే వారు సన్నజాజులు లేదా మల్లెపూలతో శివరాత్రినాడు పూజిస్తే వారి కోరిక తప్పక నెరవేతుంది. శ్రావణ మాసంలో ఒక పూట భోజనం చేసి మహేశ్వరుడిని తెల్లగన్నేరు పువ్వులతో పూజిస్తే వారికి మేలు గోదానాలు చేసిన ఫలం దక్కుతుంది. ఆషాడంలో తెలుపు రంగు కలువలతో శివుడిని పూజిస్తే కోరుకున్న కోరికలు నెరవేరుతాయి. భాద్రపదమాసంలో ఉత్తరేణిపువ్వులతో ముక్కంటిని సేవిస్తే శ్రీహరి పాదాలవద్ద శాశ్వతనివాసం లభిస్తుంది. అశ్వయుజంలో జిల్లేడు పుష్పాలతో శివుడిని ఆరాధిస్తే ఇంద్రలోక ప్రార్తి కలుగుతుంది. అంతేకాకుండా ఈ పూలతో పూజించడం వలన బంగారం దానం చేసిన ఫలితాన్ని పొందవచ్చు. ఈ విధంగా ఒక్కో మాసంలో ఒక్కో పువ్వుతో శివపూజ చేయడం ద్వారా ఎన్నో మంచి ఫలితాలను సొంతంచేసుకోవచ్చు.

**ముక్కంటిని దర్శించుకునే విధానం :**

ముందుగా విఘ్నేశ్వరుడిని, ఆ తరువాత శివుడిని, అనంతరం సుబ్రహ్మణ్యేశ్వరుడిని చివరగా పార్వతీదేవిని దర్శించాలి. శివుడిని ఎప్పుడూ నంది వెనుక నిలబడి దర్శనం చేసుకోకూడదు. నందీశ్వరుడి కుడిచెవి వద్ద ముఖాన్ని వంచి ఎడమచేతి చూపుడు బ్రొటనవేళ్ళను నందీశ్వరుని చెవులపై అర్థవృత్తంలో ఉంచి, నందికుడి చెవిలో మూడుసార్లు 'నందికేశా శివదర్శనం కోరుతున్నాను అనుగ్రహించు స్వామి' అని చెబుతూ ఎడమచేతి అర్థవృత్తంలో ఏర్పడిన ఖాళీ ప్రదేశం గుండా శివలింగాన్ని దర్శించాలి. ఇలా కాకుండా నేరుగా స్వామిని దర్శించుకుంటే దర్శనఫలం లభించదు. అదే విధంగా ప్రదక్షిణకు కూడా ఓ పద్ధతి ఉంది. పానవట్టధార బయటకు వెళ్లే ప్రదేశం నుంచే ప్రదక్షిణను ప్రారంభించాలి. వినాయకుని ఆలయం ప్రత్యేకంగా ఉన్నట్లయితే మూషికవాహనం వద్ద నుంచి ప్రదక్షిణం ప్రారంభించాలి.

**దోష నివారణ :**

మహాశివరాత్రి రోజు మహామహిమాన్వితమైన కాశీ, రామేశ్వరాలలో పూజలు నిర్వహించిన భక్తులకు సమస్త దోషాలూ పరిహారమవుతాయి. అంతే కాకుండా కాశీవిశ్వేశ్వరస్వామి, రామేశ్వరస్వామి సంపూర్ణ అనుగ్రహం లభిస్తుంది. కాశీలో మహాశివరాత్రి రోజు లక్ష్మీగణపతి హోమం, రుద్రహోమం, నవగ్రహ హోమాలు చేయించే వారంట ధన, కనక వస్తు, వాహనాలతో పాటు ఆయురారోగ్యాలకు లోలు ఉండదు.

**ఉపవాసం :**

మారిన జీవన ప్రమాణాలు, ఆహారపు అలవాట్ల కారణంగా ఒక రోజు ఉపవాసం చాలా మంచిదని నిపుణులు సైతం అంటున్నారు. అంతేకాకుండా మనస్సునూ, బుద్ధినీ పరమేశ్వరుని వైపు లగ్నం చేయడానికి ఉపవాసం చాలా చక్కగా ఉపయోగపడుతుంది. ఆ పరమాత్మను మనస్సులో నిలుపుకుని ఆయన నామసంకీర్తనను రాత్రంగా విడవకుండా చేయడమే జాగారణ ముఖ్యోద్దేశం. అందుకే మహాశివరాత్రి రోజు ఉపవాసదీక్ష చేసి భగవన్నామ సంకీర్తనతో రాత్రంగా జాగారణ చేస్తారు. ఈ విధంగా ఉపవాసదీక్ష చేసి జాగారణ చేసే వారిని ఆ పరంధాముడు తప్పక కరుణిస్తాడు. సృష్టిలో అణువణువూ నిండిన ఆ సదాశివుడు సమస్త మానవులకు శాశ్వతానందాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుడిని నిండు మనస్సుతో ప్రార్థిస్తే తప్పక ఆయన ఆలకిస్తాడు.

**స్త్రీలు రుద్రాక్షలు ధరించకూడదు ?**

స్త్రీలు రుద్రాక్షలు ధరించకూడదని చాలా మంది అనుకుంటారు. కానీ ఈ విధంగా ఎక్కడా చెప్పలేదు. రుద్రాక్షలు దైవస్వరూపాలు, దైవానికి తరతమ భేదాలూ, లింగభేదాలూ ఉండవు. ఆయనకి అందరూ సమానమే. వారు చేసే పూజలన్నీ ఆయనకు చెందుతాయి. కాబట్టి స్త్రీలు వీటిని నిరభ్యంతరంగా ధరించవచ్చని పెద్దలు అంటారు. రుద్రాక్షలు ధరించే స్త్రీ, పురుషులు ఒక్క భోజనం సమయంలోనే ఓ పద్ధతి పాటించాలి. వారు మాంసాహారులైతే రుద్రాక్షలను తీసి పక్కనపెట్టి మాంసాహారం తీసుకోవాలి. అలాగే స్త్రీలు రుతక్రమ సమయంలో వీటిని తీసివేయాలి.అశుభకార్యాలకు వెళ్లే సమయంలో స్త్రీలు వాటిని తీసి పూజామందిరంలో ఉంచి, అనంతరం తిరగి తలస్నానం చేసిన తరువాత వాటిని ధరించాలి. కొన్ని సమయాల్లో అలా తీసి పక్కనపెట్టే అవకాశం రాకపోవచ్చు. అలాంటి సందర్భాలలో వాటిని తులసీ జలంతో గానీ, ఆవు పాలతో గానీ శుద్ధి చేసి అనంతరం ధరించాలి.

– శ్రీకాంత్ కోడూరు, శ్రీమణికంఠ ప్రతినిధి



# జనవరి 26న గణతంత్రం



పచ్చార్ల ఆంజనేయులు నాయుడు, ఎడిటర్

భారత రాజ్యాంగాన్ని తెరవగానే ముందుగా కనిపించేది ప్రవేశిక, అందులోని తొలి వాక్యాలు సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యం అని విస్పష్టంగా చెబుతున్నాయి. గణతంత్రం అంటే... భారత అంతరంగిక అంతర్జాతీయ వ్యవహారాల్లో సార్వభౌమాధికారం మనదే అని అర్థం. ఇదే మన రాజ్యాంగం స్పష్టంగా చెబుతోంది. విధివిధానాలు,పరిపాలన, రాజకీయ వ్యవస్థ, అంతరంగిక, అంతర్జాతీయ వ్యవహారాలకు సంబంధించిన విధాన వ్యవస్థను శాసించే రాజ్యాంగంస్వాతంత్ర్యం వచ్చిన మూడేళ్ళకు అంటే 1950 జనవరి 26న అమలులోకి వచ్చింది. ఆనాటి నుంచి జనవరి 26న గణతంత్ర దినోత్సవం (రిపబ్లిక్‌డే) గా జరుపుకుంటున్నాం. ఈ వేడుకలను కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. 2015 జనవరి 26 రిపబ్లిక్‌డే విశేషాలను తెలుసుకుందాం...

జనవరి 26 గణతంత్ర దినోత్సవం (రిపబ్లిక్‌డే) ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం (ఇండిపెండెన్స్‌డే). ఏమిటి తేడాఈ రెండు రోజులకు ? ఇండిపెండెన్స్ డే అంటే భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజు. ఆరోజున గతాన్ని తలుచుకుంటూ, స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటాం. రిపబ్లిక్‌డే అంటే స్వాతంత్ర్యం వచ్చాక మనకంటూ ప్రత్యేకంగా ఓ రాజ్యాంగాన్ని (కాన్సిట్యూషన్) అమలులలోకి తెచ్చుకున్న రోజు. వర్తమానంలో మనం ఏమిటి ?భవిష్యత్తులో మనం ఏమిటి ? అనే విషయాలను ఆ రోజు బేరీజు చేసుకుంటూ రాజ్యాంగ నిర్మాతల్ని గౌరవించుకుంటూ, రిపబ్లిక్‌డే సందర్భంగా భారత రాజ్యాంగం గురించి కొన్ని ఆసక్తికరమైన విశేషాలను తెలుసుకుందాం.

భారత రాజ్యాంగం అసలు ప్రతులను ఇంగ్లీషు, హిందీ భాషలలో అందమైన చేతిరాతతో రాశారు.ఆ ప్రతులు పాడవకుండా ఉండేందుకు హీలియం వాయువు నింపిన బ్రీఫ్ కేసులో భద్రపరచిన పార్లమెంటు లైబ్రరీలో ఉంచారు.

ఈచేతిరాత ప్రతులపై 1950జనవరి 24న రాజ్యాంగ సభ (రాజ్యాంగ రూపకర్తలతో ఏర్పడిన సభ) లోని మొత్తం 284 మంది సభ్యులు (15 మంది మహిళా సభ్యులుసహా) సంతకాలు చేశారు.

రాజ్యాంగం రూపొందటానికి సుమారు మూడేళ్ల సమయం పట్టింది. (2 సంవత్సరాల 11 నెలల 17 రోజులు)

ప్రపంచంలో కెల్లా అతి పెద్దది భారత రాజ్యాంగమే ! అతి చిన్నది అమెరికా రాజ్యాంగం. అతి పురాతనమైనద మాత్రం ఇరాక్ వారిది. క్రీ.పూ. 2300 లోనే వారొక రాజ్యాంగాన్ని ఏర్పరచుకున్నారు.

ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగంగా (జనరహిత రాజ్యాంగం అనే అర్థంలో) భారతరాజ్యాంగానికి మంచి పేరుంది.

ఒక్కో దేశం నుంచి ఒక్కో అంశాన్ని తీసుకుని మన రాజ్యాంగాన్ని నిర్మించుకున్నాం.ఉదా: స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే భావనలను ఫ్రాన్సు రాజ్యాంగం నుంచి, పంచవర్షప్రణాళికలను రష్యా నుంచి, ఆదేశసూత్రాలను ఐర్లండ్ నుంచి సుప్రీం కోర్టు విధివిధానాలను జపాన్ నుంచి అరువు తెచ్చుకున్నాం.

భారత రాజ్యాంగంపై ఉండే జాతీయ చిహ్నాన్ని ఉత్తరప్రదేశ్‌లోని సారనాథ్‌లో అశోకచక్రవర్తి స్థాపించిన అశోక స్థంభం నుంచి స్వీకరించారు. దానిపై వుండే నాలుగు సింహాలు గుర్రం, ఎద్దులతో పాటు. అశోకచక్రం సత్యమేవజయతే అనే అక్షరాలను కలిపి, 1950 జనవరి 26వ తేది మన జాతీయ చిహ్నంగా ఏర్పరచినారు.

సంతకాలు పెడుతున్న సమయంలో పార్లమెంటు భవనం బయట భారీవర్షం కువడం మొదలైంది.అది చూచి కొంత మంది సభ్యులు 'మంచి శకునం' అని వ్యాఖ్యానించునట్లు తెలిపారు.

## డిసెంబరు 6న అంబేద్కర్ వర్ధంతి

1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పుడు మనం ఎలాంటి జీవనం గడపాలి ? మన పౌరులకు ఎలాంటి హక్కులు, బాధ్యతులు ఉండాలి. మనలను మనం ఎలా పరిపాలించుకోవాలి ?వీటికి సంబంధించిన అన్ని విషయాలను ఒక పుస్తకరూపంలో రాసుకోవాలని భావించారు. ఇందుకోసం అనేక మార్లు సమావేశమై, సుదీర్ఘంగా చర్చించారు. ఇందుకుగాను కొంత మంది మేధావులచే రాజ్యాంగ రచనా కమిటీని ఏర్పాటు చేసి ఆ కమిటీకి ఛైర్మెన్‌గా డాక్టర్ భీమ్‌రావు బాబాసాహెబ్ అంబేద్కర్‌ను నియమించారు. ఈ కమిటీ ప్రపంచంలోనివివిధ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి అతి గొప్పదైన భారత రాజ్యాంగాన్ని రూపొందించింది. ఇది 1950 జనవరి 26వ తేది నుండి అమలులోకి వచ్చింది. అప్పటి నుండి భారత రాజ్యాంగం ప్రకారం మనదేశంలో పరిపాలన కొనసాగుతున్నది. ఎంత గొప్ప రాజైన జనవరి 26న గణతంత్ర దినోత్సవం (రిపబ్లిక్ డే) గా జరుపుకుంటున్నాం.

## జనవరి 30న మహాత్మాగాంధీ వర్ధంతి



"సత్యం వద, ధర్మం చర' అంటూ ప్రవచించి అహింసా సిద్ధాంతం, సహాయ నిరాకరణ ఉద్యమాలతో బ్రిటీష్‌వారిని గడగడలాడించి దేశం నుంచి తరిమికొట్టిన జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి జనవరి 30. దురదృష్టావశాత్తూ నాథూరామ్ గాడ్సేచేతిలో దారుణ మరణానికి గురయ్యారు. గాంధీజీని మనమే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఆరాధిస్తున్నారు.

## గాన గంధర్వుడు శ్రీ ఏసుదాసు



శ్రీ ఏసుదాసు వీరు దాదాపు భారతీయ భాషలన్నింటిలో పాటలు పాడి, కళాతృష్ణ అనేది చెప్పిన గాన గంధర్వుడు మన యేసు దాసు.

ఆయన నేపథ్య గీతం పాడినా అయ్యప్ప భజనలు కీర్తించినా, కీర్తనలు, కృతులు ఆలపించినా అవన్నీ సంగీత సరస్వతికి సమర్పించే స్వరపుష్పాలవలే వేటికవేర తమ ప్రత్యేకతలను చాటుకుంటాయి. క్రీస్తు అన్నాక్రిష్ణ అన్నా ఒకటే అని గాన సభలలో భక్తిగా, వినయంగా చెప్పే ఏసుదాసు చర్చికి వెళ్లడమే కాదు, అదే ఆధ్యాత్మిక భావంతో కృష్ణ దేవాలయాన్ని సందర్శిస్తారు. ఏసుదాసు పాడిన అయ్యప్ప సుమధుర భక్తి గీతాలు విన్న వారికి భక్తి భావంతో ఉప్పొంగి పోవడమే కాకుండా నిత్యము అయ్యప్ప స్తోత్రంలు పారాయణం చస్తూ ఆయన ఆలపించిన అయ్యప్ప పాటలతో భక్త జనకోటికి ముఖ్యంగా అయ్యప్ప భక్తులకు ఒక వరంలా వెలసిన ఆణిముత్యం మన ఏసుదాసు.

ఏసుదాసు ప్రతి ఏటా అయ్యప్ప దీక్ష తీసుకొని శ్రీ ధర్మశాస్తాను దర్శించుకోవడం, ఏ మతమయినా ఆయనకు సమ్మతమేనని చెప్పడానికి నిదర్శనం కనుకనే ఆయన అంత గొప్పవాడు. 2002లో ప్రభుత్వం వారు 'పద్మభూషణ్' అవార్డును ఎంపిక చేసిన ప్రముఖుల్లో మన మధుర గాన గాయకుడు పద్మశ్రీ డా. కె.జె. ఏసుదాసు గారి పేరు ఎంపిక కావడం గర్వించదగ్గ విషయం.

# బాధలు కూడా బలమే !

## ఫిబ్రవరి 19, రామకృష్ణ పరమహంస జన్మదినం సందర్భంగా



కొందరు మహాభక్తులు తాముగా ఎన్నో రకాల శారీరక రోగాలను, అవకరాలను, ఈతిబా ధలను కలిగి ఉండి కూడా వాటిని మౌనంగా భరిస్తూనే ఇతరులకు వాటినుంచి బయటపడేందుకు కావలసిన శక్తిని, ధైర్యాన్ని, సూచనలను అందిం చడాన్ని చూస్తుంటాం. శ్రీరామకృష్ణ పరమహంస, రమణమహర్షి అందుకు ఉదాహరణ.వారు తమకు కలిగిన శారీరక కష్టానికి ఎప్పుడూ కృంగిపోలేదు సరికదా, ఆకష్టం ద్వారా భగవంతుడు తమ పాపకర్మలను ప్రక్షాళనం చేసినట్లుగా భావించారు. మనంఈ శరీరంలో జీవిస్తున్నందుకు చెల్లించవ లసిన పన్నురలు రోగాలు, కష్టాలుఅని, వాటిని చూసి బెంబేలెత్తి పోకూడదని రామకృష్ణ పరమ హంస ఎప్పుడూ బోధించేవారు. అంతేకాదు, కష్టం లోనూ, సుఖంలోనూ, ఆ భగవంతుడు ఒక్కడే తమ కు తోడుగా ఉన్నాడనే భావనను కలిగి ఉండటమే నిజమైన ఆధ్యాత్మికత అని కూడా ఆయన చెప్పే వాడు. కష్టాలు, కడగండ్ల విషయంలో రామకృ ష్ణులవారు ఇంకా ఏమి చేప్పేవారంటే...

' ఈ లోకంలో బాధలు, కష్టాలు అంద రికీ ఉంటాయి. అయితే ఒక కష్టం కలగగానే, ఎవరైనా ముందు చేసే పని వెంటనే దానిని తొల గించమని భగవంతుని ప్రార్ధించటం. కాని బలమైన ఆధ్యాత్మిక భావాలు కల వారు ఎప్పుడూ కూడా తమ కష్టాలను, ఇబ్బందులను తొలగించమని దేవుని కోరుకోరు. దాని బదులు ఆ బాధల్ని ఓర్చు కునే శక్తిని తమకు ఇవ్వవలసినదిగా ప్రార్థిస్తారు. ఆధ్యాత్మికంగా ఉన్నతస్థాయికి చేరిన వారు రకర కాల నొప్పులూ, అవమానాలు, అవహేళనలూ, ఆపద లూ తదితరాలను కూడా ఉన్నతమైన ప్రయోజనాల వైపు తమని పురిగొల్పే సాధనాలుగా, ఆయుధాలుగా మలచుకుంటారు" అని కొన్ని రకాల కర్మల ఫలాలు ఆయా కష్టాలను లేదా బాధలను అనుభవించడం వల్లనే తీరుతాయని పరమహంస అంటారు. వాస్తవానికి కష్టాల నుంచి పారిపోవాలనుకునేవారు మానసికంగా, శారీరకంగా చాలా బలహీనంగా తయారవుతారు. అందుకే ఎప్పటి పాపకర్మలను అప్పుడు దగ్ధం చేసుకోవడమే సరైన మార్గం. మనలోని చెడును, కల్మషాలను కడిగివేయడానికి లభించిన అవకాశా లుగా ఆ కష్ట నష్టాలను, అనారోగ్యాలను భావించి వాటిని అధిగమించడానికి కావలసిన మనోధైర్యాన్ని పెంచుకునే దిశగా కృషి చేయాలి. దీనినిబట్టి దైవకృ పఅంటే మన కష్టాలు తొలగిపోవడం మాత్రమే కాదని, దానిని భరించడానికి కావలసిన స్థిరబుద్ధిని, మానసిక నిశ్చలతను ఎదుర్కొనే బలమని కూడా గుర్తించాలి.

**మాలలు వేసిన మా గురుస్వామికి పాదాభివందనం నమో నమ:**



**జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పాదాభివందనం నమో నమ:**



– ఎడిటర్

పార్వతీపుత్రా నమోనమ:
పరమశివా పుత్ర నమో నమ:

**వావర్‌మిత్రా నమో నమ:
శబరీగిరీష నమో నమ:**



**మన దేశంలోనే అతి పెద్ద వినాయకునిపై ఇంత చిన్న చూపేందుకు ?**

అడ్డంకులు తొలగింపు ఆది దేవతగా గుర్తింపు పొందిన గణపతి, గణేష్, వినాయకుని ఆరాధన చారిత్రక తొలికాలం. అంటే క్రీ.శ. 1వ శతాబ్ది నుంచే తెలుగునేలపై ఉన్న ఆధారాలున్నాయి. కర్నూలు జిల్లా వీరాపురంలో క్రీ.శ. 2-3 శతాబ్ధాల నాటి గణేశుని మట్టి బొమ్మ, హైదరాబాద్ సమీపంలోని కీసరగుట్టలో క్రీ.శ. 4వ శతాబ్ధి గణపతి రాతి బొమ్మ దొరికాయి. అదే శతాబ్ధపు వేల్పూరు శాసనంలో దంతి ముఖారాధన ప్రస్తావన ఉంది. బాదామీ, చాళుక్యుల కాలంలో శివుని పక్కనున్నట్లు తూర్పు చాళుక్య, తూర్పు పాటు గణేశారాధన, గనాపత్యశాఖగా వర్ధిల్లింది. చిన్న చిన్న గణపతులనే కాక, పెద్ద కందూరు చోళుల కాలానికి దేశంలోనే అతి పెద్ద గణపతిని చెక్కే వరకు దారి తీసింది. మహబూబ్‌నగర్ జిల్లా తిమ్మాజీ పేట మండలం, అచంచ గ్రామ పొలాల్లో 25 అడుగుల సహజసిద్ధమైన ఒక ఎర్ర ఇసుక రాతి గుండును గణపతిగా చెక్కారు. కందూరు చోళ శిల్పులు క్రీ.శ. 11-12 శతాబ్ధాల మధ్య కాలానికి చెందిన ఈ విగ్రహం ఉనికిని హైదరాబాద్‌కు చెందిన నడుస్తున్న చరిత్ర వ్యాసరచయిత ఐదేళ్ళ క్రితం బయటి ప్రపంచానికి స్వతంత్ర పాలన సాగించిన తెలుగు చోళులే కందూరు చోళులు. మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలంలో గల కందూరి వారి రాజధాని మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలో ఈ వంశీయులు అనేక దేవాలయాలు నిర్మించారు. నల్లగొండ జిల్లా పానగ్లులోని పచ్చల సోమేశ్వరాలయాన్ని కందూరు చోళులే నిర్మించారు. విషయానికొస్తే ఈ విగ్రహంలోని గణపతి లలితాసనంతో కూర్చొని స్వహస్తాలతో దంతం, లడ్డూలను, పరహస్తాలతో పాశాంకుశాలను ధరించి ఉన్నాడు. పొట్టమీద నాగ యజ్ఞోపవితం, కాళ్లకు కడియాలు, తలపై జటామకుటాన్ని కలిగి ఉన్నాడు. కిరీటంతో పాటు తలపై కళ్లను కూడా తీర్చిదిద్దకుండా అలానే వదిలేశారు. ఆనాటి శిల్పులు బహుళ కాకతీయ రుద్రదేవుడు క్రీ.శ. 1163లో జిల్లాలోని నంది వద్ద మానుపై దాడి చేసిన సందర్భంగా పనులకు ఆటంకం ఏర్పడి ఉందొచ్చు. ఏదేమైనా ఐదేళ్ల నాడే బాగా ప్రచారానికి నోచుకున్న ఇంత పెద్ద గణపతి విగ్రహాన్ని ప్రభుత్వం రక్షిత శిల్పంగా ప్రకటించలేదని స్థానికుల ప్రోద్భలంతో హైదరాబాద్ భక్తులు దానికి గుడి కట్టడానికి ప్రయత్నిస్తున్న నేపథ్యంలో అరుదైన ఈ విగ్రహాన్ని జాతీయ వారసత్వ భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపైన ఉంది.

పాకిస్తాన్‌లో చారిత్రక హిందూ ఆలయం

కటాసరాజ దేవాలయం

దక్షయజ్ఞ సమయంలో, సతీదేవి ప్రయోప్రదేశం చేసినదన్న వార్త తెలిసినపుడు శివుని కంటి నుంచి రెండు కన్నీటిబొట్లు రాలాయి. అవి భూమి మీద పడినపుడు, ఒకటి ఇక్కడి కటాస క్షేత్రంలోని అమృతకుండ్ తీర్థంగానూ, రెండవది భారతదేశం, రాజస్థాన్‌లోని అజమేరు (అజ్మీర్)లోని పుష్కరరాజ్ తీర్థంగానూ మారాయి.

మహాభారత అరణ్యపర్వంలో పాడవులు అరణ్యవాసంలో ఉన్నప్పుడు ఒక బ్రాహ్మణుడు పాండవులవద్దకు వచ్చి తాను అగ్నిని మధించే ఆరణిని ఒక చెట్టు కొమ్మలో దాచాననీ, అప్పుడే వచ్చిన ఒక దుప్పి ఆ కొమ్మను రాచుకొన్నందున ఆరణి దాని కొమ్ములలో చిక్కుకొని పోయినదని దానిని తెచ్చి ఇవ్వవలసినదిగా కోరగా ధర్మరాజు నలుగురు తమ్ముళతో కోరగా ధర్మరాజు నలుగురు తమ్ములతో లేడిని పట్టుకోవడానికి బయలుదేరుతారు. కొంత సేపటికి ఆ లేడి మాయమవుతుంది.వెతికి వెతికి అలసటచెంది మంచి నీరు తెమ్మని నకులుని పంపగా...అతను ఎంతకూ రాకపోవడంతో సహదేవుని పంపుతారు. అదే విధంగా అర్జునుడు, భీముడు ఎవరు తిరిగిరారు. చివరకు ధర్మరాజు బయలుదేరి మంచినీటి కొలును ప్రక్కనే పడివున్న నలుగురు తమ్ములను చూసి దు:ఖముతో భీతిల్లుతాడు. అంతలో అదృష్యవాని ఇలా పలుకుతుంది. "ధర్మనందనా నేను యక్షుడను. ఈ సరస్సు నా ఆధీనంలో ఉన్నది. నేనడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పక, నీ తమ్ముళ్లు అహంభావంతో దాహం తీర్చుకోబోయి నందుననే ఈ గతిపట్టినది. నీవయిననూ, నా ప్రశ్నలకు సమాధానం చెప్పి నీ దాహం తీర్చుకో" అన్నాడు యక్షుడు. దానికి సరే అన్నాడు ధర్మరాజు. వీటినే యక్షప్రశ్నలుగా హిందువులు చెప్పుకుంటూ ఉంటారు. ఇది కటాక్షేత్రంలోని అమృతకుండ్ వద్దనే జరిగింది.

చరిత్ర ...

ఇక్కడ 100కిపైగా ఉన్న ఆలయాల్లో ఎక్కువ శాతం 900 సంవత్సరాలు లేదా అంతకన్నా పూర్వానివేనని చరిత్రకారుల ఉద్దేశం. కటాసక్షేత్రం ఉచ్ఛస్థితిలో ఉన్నప్పుడు విశ్వవిద్యాలయంగా కూడా భాసిల్లినది. ఎందరోదేశీ, విదేశీ విద్యార్థులు ఇక్కడ విద్యనభ్యసిస్తూ ఉంటేవారు. ప్రముఖ గణితజ్ఞుడు అల్బెరూనీ ఈ విశ్వవిద్యాలయంలో సంస్కృత అధ్యయనం చేస్తూ భూమి చుట్టుకొలతను లెక్కించాడు. 1947 కాలంలో ఇక్కడి హిందూవులందరూ భారతదేశంలోని పంజాబ్‌కు వెళ్లిపోయారు.

రెండు దశాబ్ధాల కిందట ఆంగ్లేయులు భారతదేశ మంతటా ఆధిపత్యం కొనసాగిస్తున్న రోజులవి. అలాంటి రోజుల్లో గుంటూరు ప్రాంతం నుంచి కొన్ని అగ్రవర్ణ కుటుం బాలు అనంతపురం జిల్లాలోని మరూరు గ్రామానికి వలస వచ్చాయి. వారు వస్తూ తమ పనులు చేయించుకునేందుకు కొంత మంది దళితులను వెంటబెట్టుకొని వచ్చారని స్థానికుల కథనం. గ్రామపెద్దల కథనం మేరకు గుంటూరు నుంచి వచ్చిన వారిలో ఒక దళిత కుటుంబానికి చెందినవాడే చిన్న కదరయ్య. తన తాత, తండ్రి మరూరుల బానిసత్వంలో మగ్గిపోయారు. మరూరులో పుట్టి పెరిగిన చిన్న కదరయ్య బాల్యం నుంచే భిన్నమైన ఆలోచనాధోరణి కలిగి ఉండేవారు. పన్నెండేళ్ళ ప్రాయంలోనే అల్లరి చిల్లరగా తిరిగేవారు. ఒక రోజు ఈ విషయమై తండ్రి మందలించాడు. దీనితో చిన్న కదరయ్య ఇల్లు వదిలివెళ్లిపోయాడు. ఒక సిద్ధాంతి పంచనచేరి వేదాలు, పురాణాలను చిన్న వయస్సులోనే అభ్యసించారు. ఒక రోజు గురువు ఒక రాగిరేకుతో చేసిన తాయెత్తును చిన్న కదరయ్య తొడను చీల్చి భద్రపరిచాడు. ఆయుర్వే దంలో ఆయనది అందెవేసిన చేయి.తాంత్రిక విద్యలను కూడా ఆయన అభ్యసించారు.14 ఏళ్ల తరువాత తన గురువుతో కలిసి చిన్న కదరయ్య తిరిగి స్వగ్రామం చేరుకు న్నారు. సిద్ధాంతి తన శిష్యున్ని స్వగ్రామంలోనే తన తల్లిదండ్రులతో పాటు ఉండమని చెప్పి వెళ్లిపోయాడు. ఆ రోజునుంచి చిన్నకదరయ్య ఊళ్లో దళితులను జట్టుగా ఏర్పాటుచేసి విద్య నేర్పడం ప్రారంభించారు. ఆకట్టుకునే రూపం, శారీరక దారుఢ్యంతో పసుపు వర్ణ ఛాయల ఓ ప్రసన్నంగా కనిపించేవారు. చదువులేకపోవడంతో గ్రామా లని తన తల్లిదండ్రులు, బంధుమిత్రులు అగ్రవర్ణాల ఆధిప త్యానికి బలిపశువులు అవుతుంటే చూసి సహించ లేకపోయారు. దీనితో బానిసత్వంపైన, కులవివక్షపైన చైతన్య శంఖం పూరించారు.

# 41 రోజుల దీక్షతోనే పడిమెట్లు ఎక్కవలెను

"స్వామియే శరణమయ్యప్పా' అని అర్పణ చేసుకుంటే స్వామి అభయ హస్తం తప్పక అందుతుంది. శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా అవసరమైన దృఢత్వం లభిస్తుంది. అంతేకాదు నలభై ఒక్కరోజులు దీక్ష చేయకుండా ఇరుముడితో పదునెట్టాంబడి ఎక్కిన వారికి, శబరిగిరికి సామాన్లు మోసే గాడిదలకు తేడా లేదని ' శ్రీ స్వామి విమోచనానంద మహరాజ్' వారు ఒక సందర్భములో చెప్పారు.

వీరు కన్యాకుమారి నుండి కాశ్మీరం వరకు పర్యటించి వారణాసి, హరిద్వార్, శ్రీరంగపట్టణము, కరప్పత్తూర్, విజయవాడ, పూనా, మండపేట, వంటి అనేక నగరాలలో శ్రీ అయ్యప్ప స్వామి మందిరాలను ప్రతిష్టించిన మహాత్ముడు ' శ్రీ స్వామి విమోచనా నంద స్వామి గారు" అయ్యప్పస్వామి పేరుతో శబరిగిరిపై ప్రతిష్టింపబడ అర్పించబడుతున్న ఆపరాత్పరుని ఆశీర్వాదం అభయ హస్తం కోరువారికి కఠోర నియమాలు నిర్దేశింపబడినవి. ఆ నలుబది ఒక్క దినముల దీక్షా కాలంలో మాలను ధరించిన సాధకుడు దైవశక్తికి అతి సమీపంలో జీవిస్తాడు. అంతకంటే ఈనాటి స్వార్థ జీవన పోరాటంలో నిత్యం అలసిపోతున్న మానవుడికి కోరదగ్గది ఏముంది ? మండల కాలము వ్రతదీఓ యుండలేని వారు శ్రీస్వామి దర్శనార్థులై వచ్చువారు వెనుక మెట్ల ద్వార దర్శించవచ్చుననియే చెప్పబడినది. కాని అర్థమండలం, పావు మండలం, అని శబరియాత్ర చేయు వారిపై శ్రీ అయ్యప్ప స్వామి వారు ఆగ్రహించక పోయినా ఆ పదినెట్టాంబడి దేవతలు 'ఆహా ! ఇతడు మండల కాలవ్రత దీక్షలేక నాపై కాలుమోపినాడే ' యని అలిగిపోవుటకు అవకాశమివ్వ కూడదనియే పెద్దల మాట.

కాబట్టి ప్రతి వారును 41 రోజుల దీక్షతోనే పడిమెట్లు ఎక్కువలెనని ఈ విషయంలో ఏ ఒక్కరికిని మినహాయింపు లేదని తెలిసికొని శబరిగిరి అయిన 'శ్రీధర్మశాస్తా' అనుగ్రహము పొందగలరని కోరుతున్నాను.